01ATP02F_01ATP02F.qxd 02-04-2025 PM 11:16 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 03 ఏప్రిల్ 2025 పేజీలు : 04

రసకందాయంలో కదిరి మున్సిపల్ గిరి

- అవిశ్వాస తీర్మాణ పత్రాన్ని కలెక్టర్‌కు సమర్పించిన కౌన్సిలర్లు - మున్సిపాలిటీలో అభివృద్ధి శూన్యం : ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కలెక్టర్ చేతన్‌కు చైర్‌పర్సన్‌పై అవిశ్వాస తీర్మాణం అందజేస్తున్న కౌన్సిలర్లు ,మీడియాతో మాట్లాడుతున్న కందికుంట

మీడియాతో మాట్లాడుతున్న కౌన్సిలర్లు

కదిరి, మార్చి 2 ప్రభాతవార్త

కదిరి మున్సిపల్ చైర్ పర్సన్ అవిశ్వాస తీర్మాణం రసకందాయంలో పడినట్లైంది. ప్రధానంగా ప్రస్తుత మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీసాను గద్దె దింపేందుకు ఇటు సొంత పార్టీ కౌన్సిలర్లు, అటు టిడిపి కౌన్సిలర్లు సమాయత్తం అయ్యారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ నేతృత్వంలో మూకుమ్మడిగా కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ చేతన్‌కు అవిశ్వాస తీర్మాణం ఒప్పంద పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంక టప్రసాద్ మాట్లాడుతూ.. ప్రస్తుత మున్సిపల్ చైర్‌పర్సన్ నాయకత్వంలో నాలుగేళ్లుగా కదిరి మున్సిపాలిటీ అభివృద్ధిని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండటం శోచనీయమన్నారు. మున్సిపల్ అభివృద్ధిపై పాలకులకు ఏ మాత్రం చిత్తశుద్ధి లేదన్న సంగతి ప్రజలు గమనించారన్నారు. కదిరి పట్టణ ప్రజలు మార్పు కోరుకుంటున్నట్లుగా స్పష్టంగా తెలుస్తోందన్నారు. అందుకు గానే వైసిపి, టిడిపి కౌన్సిలర్లు అభివృద్ధిని కాంక్షించి కొత్త నాయకత్వం వైపు మొగ్గు చూపుతున్నారన్న సంగతి ఒకసారి అందరు గుర్తు చేసుకోవాలన్నారు. ఇదిలా ఉండగా గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి సైతం చైర్‌పర్సన్‌పై 2.50 సంవత్సరం పూర్తి అయిన సందర్భంలో గద్దె దించేందుకు వైసిపి కౌన్సిలర్లు అందరూ కలిసి తిరుగు బాహుట ఎగురవేసి, క్యాంపురాజకీయాలు చేసిన సంగతి అందరికీ తెలిసిందే అన్నారు. కాగా ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు నాలుగు సంవత్సరాలు పూర్తి అయ్యే వరకు అవిశ్వాస తీర్మాణం వర్తించదన్న కోణంలో కౌన్సిలర్లు అందరూ ఉండిపోయారు. ప్రస్తుతం వైసిపి, టిడిపి కౌన్సిలర్లు అందరూ ఏకమై కందికుంట సమక్షంలో జిల్లా కలెక్టర్ చేతన్‌కు అవిశ్వాస తీర్మాణ ఒప్పంద పత్రాన్ని సమర్పించడం కొసమెరుపుగా నిలుస్తుంది. కూటమి ప్రభుత్వంలో కదిరి మున్సిపాలిటీని అభివృద్ధి దిశగా దూసుకుపోతుందన్న దిశలో కౌన్సిలర్లు అందరూ అవిశ్వాస తీర్మాణంతో చైర్‌పర్సన్‌ను గద్దె దించడానికి ప్రయత్నాలు చేశారు. అంతేకాక ప్రస్తుత చైర్‌పర్సన్ కుటుంబ నియంత పోకడాలకు చెక్కుపెట్టాలన్న ఉద్దేశ్యంతో వీరి ఆగడాలకు కళ్లెం వేయడానికి మున్సిపల్ చైర్‌పర్సన్ మార్పును కోరుకుంటూ కౌన్సిలర్లు అందరూ ఏకతాటిపైకి రావడంతోపాటు కొన్ని రాజకీయ పరిణామాల నేపథ్యంలో నిన్నటి దినం అకస్మాత్తుగా మున్సిపల్ వైస్‌చైర్‌మన్ కొమ్ము గంగాదేవి రాజీనామా సమర్పించడం, తదితర అంశాలను బేరీజు వేసుకుంటే మున్సిపల్ చైర్‌పర్సన్ పీటం నుంచి చైర్మన్‌ను దించడానికి రంగం పూర్తిగా సిద్ధమైనట్లు పట్టణ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో టీడీపీ అరాచకాలు ఎదుర్కొంటాం

- ఈనెల 8న కురుబ లింగమయ్య కుటుంబానికి వైయస్ జగన్ పరామర్శ
- పది నెలల కూటమి పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు
- జిల్లాకు 55 టీఎంసీలు వస్తే 55 వేల ఎకరాలకే అందించడమేంటి?
- నీళ్లు ఏమయ్యాయో ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై లేదా?
- ప్రజలు తిరుగులేని మెజార్టీ ఇచ్చింది మీరు సంపాదించుకోవడానికా?
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరిక

విలేకరులతో మాట్లాడుతున్న వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లాలో అధికార పార్టీ అరాచకాలను ఎదుర్కొనేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సిద్ధంగా ఉంటుందని సీనియర్ నేత,వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో మెజార్టీ లేదని తెలిసినా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు బెదిరింపులు, దాడులు, దౌర్జన్యాలు చేశారని మండిపడ్డారు. అయినా 51 స్థానాలకు గాను 39 స్థానాల్లో వైసీపీ విజయం సాధించిందని చెప్పారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అనంత వెంకటరామిరెడ్డి తో పాటు వైసిపి జిల్లా నాయకులు మీసాల రంగన్న, బీసీ రమేష్ గౌడ్, సాములురూ రాజగోపాల్, ఉమ్మడి మదన్ మోహన్ రెడ్డి, ఆలమూరు శ్రీనివాసరెడ్డి, కె.ప్రకాష్ రెడ్డి సాకే చంద్ర, నరసింహులు తదితరులు ఈ సందర్భంగా అనంత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల్లో తమ పార్టీ గుర్తు మీద గెలిచిన ప్రతినిధులే ఉన్నారని తెలిపారు. మరో ఏడాదిలో ఎన్నికలు ఉన్నాయని, ఇలాంటి తరుణంలోనూ అధికార పార్టీ నేతలు దౌర్జన్యం చేయడం ఏంటని ప్రశ్నించారు. గతంలో కూడా వైసీపీ ఎమ్మెల్యేలను చంద్రబాబు తన పార్టీలోకి తీసుకున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ లేదని తెలిసినా సిగ్గు లేకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ✓అంత ఉబలాటంగా ఉంటే.. చట్ట పరిధిలో అవకాశం ఉంటే స్థానిక సంస్థలను రద్దు చేయండి. ఎన్నికలకు వెళ్దాం. అంతేగానీ ఇలా దొడ్డిదారిలో తీసుకోవడం ఏంటి? రామగిరిలో మాకు మెజార్టీ లేదని, ఎంపీపీ అభ్యర్థి కూడా లేరని ఎమ్మెల్యే పరిటాల సునీతే స్వయంగా చెప్పారు. కానీ రామగిరి, గాండ్లపెంట ఎంపీపీ ఎన్నికల్లో జరిగిన దౌర్జన్యాలు ఏంటి? 15, 20 ఏళ్ల క్రితం ఉన్న పరిస్థితులను మళ్లీ తీసుకురావాలని అనుకుంటున్నారా? అని ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో పోలీసులు కూడా చేతులెత్తేశారు.. ఎస్పీలతో కూడా నేను మాట్లాడాను. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు పోలీస్‌స్టేషన్లు తీసేయమంటే తీసి వేయడానికి సిద్ధంగా ఉన్నారా? అని ఆయన అడిగారు. రామగిరి మండలంలో జరిగిన అరాచకానికి కారణం ఎవరు? మా సింబల్ పై గెలిచిన వాళ్లను ఎలా తీసుకెళ్తారు? మిమ్మల్ని ఎదిరిస్తే మనుషుల్ని చంపేస్తారా? పాపిరెడ్డిపల్లిలో కురుబ లింగమయ్య కుటుంబానికి మా పార్టీ అండగా ఉంటుంది. ఈనెల 8వ తేదీన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శిస్తారు. ఆ కుటుంబానికే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులకు వైఎస్ జగన్ అండగా ఉంటార్మ అని స్పష్టం చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరుగుతున్న దౌర్జన్యాలు, అరాచకాలకు సీఎం చంద్రబాబు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాకు హెచ్ఎల్‌సీ, హెచ్ఎన్ఎస్ఎస్ (హంద్రీనీవా) ద్వారా సుమారు 55 టీఎంసీలు వస్తే కేవలం 55 వేల ఎకరాలకు అందించినట్లు సాక్షాత్తూ కలెక్టర్ ప్రకటించారంటే ఇంతకంటే దురదృష్టకరం ఇంకొకటి ఉంటుందా? అని అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. ✓జిల్లాకు 30.9 టీఎంసీల హెచ్ఎల్‌సీ ద్వారా వచ్చాయి. 24 టీఎంసీంలు హంద్రీనీవా ద్వారా మిగతా 3 లో...

రామగిరి మండలంలో ఇప్పటివరకు ఫ్యాక్షన్ హత్యలు లేవు

- అనుకోకుండా జరిగిన సంఘటనను ఫ్యాక్షన్ గా చిత్రీకరిస్తున్నారు
- తోపుదుర్తిపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం

ప్రజాదర్బార్‌లో మాట్లాడుతున్న ఎంఎల్ఏ పరిటాల సునీత

అనంతపురం, ఏప్రిల్ 1, (ప్రభాత వార్త బ్యూరో)

రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలంలో ఇప్పటివరకు ఎక్కడా ఫ్యాక్షన్ హత్యలు జరగలేదని.. కానీ అనుకోకుండా జరిగిన ఒక సంఘటనను ఫ్యాక్షన్ హత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారంటూ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో ఇవాళ ప్రజా దర్బార్‌కార్యకర్తలు, ప్రజల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 40 అర్జీలు రాగా వాటి పరిష్కారానికి చొరవ తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ఇందులో ముఖ్యంగా భూ సమస్యలు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, ఉద్యోగుల సమస్యలు, ఫించన్లు, రోడ్డు సౌకర్యం, మన్నీల ఎస్సీ కాలనీలో త్రాగునీటి కోసం బోరు వంటి అంశాల గురించి అర్జీలు వచ్చాయి. వీటన్నింటినీ త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సునీత హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో 83 వేలకు పైగా సభ్యత్వాలు నమోదు చేసి.. జిల్లాలో రెండవ స్థానంలో నిలిచినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు అంజనప్ప నుంచి ఎమ్మెల్యే సునీత సభ్యత్వం కార్డును తీసుకున్నారు. ఇప్పటివరకు ఎనిమిది మంది మరణించగా వారికి ఇన్సూరెన్స్ వచ్చిందని తెలియజేశారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు వస్తాయని... గత వైసిపి ప్రభుత్వం తొలగించిన వాటిని పునరుద్ధరిస్తామని ఆమె స్పష్టం చేశారు. మరోవైపు ఎనిమిది మంది ఎంపీటీసీలు మీ వైపు ఉంటే ఎందుకు వారిని క్యాంపులకు తరలిం చారో చెప్పాలని ఆమె మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిని ప్రశ్నించారు. రాప్తాడు నియోజకవర్గం వైసీపీలోకి మరో నేత వచ్చాడు అన్న కంగారుతో జగన్ రెడ్డి దృష్టిలో పడాలనే ఉద్దేశంతో లేనిపోని రచ్చ చేస్తున్నాడంటూ ప్రకాష్ రెడ్డిపై మండిపడ్డారు. మాకు ఎంపీపీ గెలవాలన్న ఉద్దేశం ఉండి ఉంటే నువ్వు ఆపలేవన్నారు. ఎన్నికల సమయంలోనే తమను పోటీ చేయవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని.. లేని పక్షంలో 6మండలాల్లో ఎంపీపీలు మా పార్టీ వారే ఉండేవారని సునీత స్పష్టం చేశారు. పాపిరెడ్డిపల్లిలో జరిగిన సంఘటన అనుకోకుండా జరిగిందని.. అయితే అది ఫ్యాక్షన్ హత్యగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. అసలు రామగిరి మండలంలో ఫ్రాక్షన్ అన్నదే లేదన్నారు. లింగమయ్య ఇంటి పేరును మార్చి కురుబ లింగమయ్య అంటూ కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు మాపై ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించారని.. వారి సమస్యల పరిష్కారంలో తాము బిజీగా ఉన్నామన్నారు. మేము అనుకుంటే నియోజకవర్గంలోనే కాదు జిల్లాలో కూడా అడుగు పెట్టలేవని ఎమ్మెల్యే సునీత హెచ్చరించారు.

ఎమ్మెల్సీగా బిటి నాయుడు ఎంపికపై కాలవ హర్షం.

అనంతపురం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త బ్యూరో

బిటి నాయుడును రెండోసారి ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం పట్ల బోయ, వాల్మీకి సామాజిక వర్గం తరపున ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

ముఖ్యమంత్రికి బోయ, వాల్మీకులపై ఉన్న ప్రత్యేక అభిమానానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం బిటి నాయుడు ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కాలవ హర్షం ప్రకటించారు.

ఆరు దశాబ్దాలకు పైగా ప్రతిపాదన దశలో ఉన్న బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలనే ప్రక్రియను వేగవంతం చేయటానికి బీటి నాయుడు తనవంతు కృషి చేస్తారనే ఆశాభావం వ్యక్తపరిచారు.

పరిటాల కుటుంబం దౌర్జన్యాలు పెచ్చురిల్లాయి

- కమ్యూనిస్టులు స్పందించాలి - 8న వైఎస్ జగన్ కార్యక్రమానికి కార్యకర్తలు ఉవ్వెత్తున కదలిరావాలి
- వైసిపి జిల్లా నేత తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి ధ్వజం

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా నాయకుడు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి

అనంతపురం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త బ్యూరో

తల్లిగా మాతృమూర్తిగా ఉండాల్సిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత దౌర్జన్యాలు, హత్యా ఖాండలను ప్రోత్సహిస్తోందని వైసిపి జిల్లా నేత తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి (చందు) ధ్వజమెత్తారు. పాపిరెడ్డిపల్లి సంఘటనలో కురుబ లింగమయ్యను అన్యాయంగా చంపారని ఈ సంఘటనలో బాధితులను పరామర్శించేందుకు ఈ నెల 8వ తేదిన తమ నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రామగిరి మండలానికి వస్తున్నారని ఆయన తెలిపారు. వైఎస్.జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని ప్రాంతాలనుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్థానిక వైసిపి జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రామగిరి ఎంపిపి ఎన్నికల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత, ఆమె కుమారులు, బంధువులు దౌర్జన్యాలకు పాల్పడ్డారన్నారు. ఎన్నికల్లో బి-ఫారంలు ఇచ్చేందుకు వైసిపి తరుపున వెళ్లిన కురుబ నాగిరెడ్డి, రాప్తాడు వైసిపి నాయకులు రామాంజినేయులు తదితరులపై దాడులు చేశారన్నారు. అడ్వకేట్ నాగిరెడ్డి వాహనంపై దాడి చేసి కౌంటర్ కేసులు పెట్టుకునేందుకు వాళ్ల వాహనం అద్దాలను కూడా పగలగొట్టుకున్నారని ఆయన ఆరోపించారు. రామగిరి మండలం పాపిరెడ్డిపల్లికి చెందిన వైసిపి నాయకుడు జయచంద్రారెడ్డి ఇంటిపై పరిటాల బంధువులు రెండు రోజులపాటు దాడులు చేశారని, కేవలం ఎంపిటిసి క్యాంపులో జయచంద్రారెడ్డి కీలకంగా ఉన్నాడన్న అక్కసుతోనే జయచంద్రారెడ్డి ఇంటిపై దాడి చేశారన్నారు. హత్యకు గురైన కురుబ లింగమయ్య వైసిపి కార్యకర్తని లింగమయ్య కుమారుడు జయచంద్రారెడ్డి కుమారుడు స్నేహితులని ఓ ప్రశ్నకు సమాధానంగా తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ విషయంలో రామగిరి ఎస్ఐ యాదవ్ ఏకపక్షంగా వ్యవహరించడం వల్లే తాము ఫిర్యాదు చేస్తున్నామని ఆయన తెలిపారు. పోలీసు అధికారులపై తమకు ఎలాంటి కోపం లేదని అయితే ఎస్ఐ సుధాకర్ యాదవ్ దుర్మార్గంగా వ్యవహరించారని ఆయన ఆరోపించారు. 2006లో తాము రాజకీయాల్లోకి వచ్చామని, కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి రైతులకు బోర్లు వేశామని, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం రైతులు, ఇతర వర్గాల కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఇప్పటికీ తోపుదుర్తి సోదరులమైన మేము పరిటాల కుటుంబీకుల దౌర్జన్యాలను ఎండగడతామని నియోజకవర్గ ప్రజలకు అండగా నిలబడుతామని ఆయన వెల్లడించారు. ఇప్పుడు పరిటాల కుటుంబం దౌర్జన్యాలు చేస్తే రాబోయే కాలంలో వడ్డీతో సహా చెల్లిస్తామని ఆయన హెచ్చరించారు. పరిటాల కుటుంబీకుల దౌర్జాన్యాలపై పోరాడేందుకు వామపక్ష పార్టీలైన సిపిఐ, సిపిఎం తదితర వామపక్షాలు మాతో కలసి రావాలని, ఇదే వేదిక ద్వారా కోరుతున్నట్లు ఆయన విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే పరిటాల కుటుంబీకులు ఈ ప్రాంతంలో చేస్తున్న దౌర్జన్యాలపై పట్టించుకోలేదన్న కారణంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌బాబును గతంలో తాను తిట్టిన మాట వాస్తవమేనని గతంలోనే ఈ విషయంలో క్షమించాలని వారినికోరానని, మళ్లీ ఇప్పుడు కూడా క్షమించాలని సీఎం చంద్రబాబును మంత్రి లోకేష్‌ను కోరుతున్నట్లు తోపుదుర్తి చందు వెల్లడించారు. అయితే పరిటాల కుటుంబం దౌర్జన్యాలను ఇప్పటికైనా ఫుల్‌స్టాప్ పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబును, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కోరుతున్నట్లు ఆయన వెల్లడించారు. విలేకర్ల సమావేశంలో ఆత్మకూరు వైసిపి మండల కన్వీనర్ బాలపోతున్న, కనగానపల్లి వైసిపి మండల కన్వీనర్ నాగమణి, అనంతపురం రూరల్ వైసిపి మండల కన్వీనర్ గోవిందరెడ్డి, రాప్తాడు ఎంపిపి జయలక్ష్మి, వైసిపి నాయకులు సత్తిరెడ్డి, అనంతపురం రూరల్ ఎంపిపి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పారదర్శకంగా కానిస్టేబుళ్ల బదిలీలు

-కౌన్సెలింగ్ నిర్వహించి 89 మంది కానిస్టేబుళ్లను బదిలీలు చేసిన జిల్లా ఎస్పి

కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్న జిల్లా ఎస్పి జగదీష్

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

జిల్లా ఎస్పి పి.జగదీష్ పారదర్శకత, నిబంధనలే ప్రామాణికాలుగా తీసుకుని సీనియార్టీ ఆధారంగా సిబ్బంది కోరుకున్న చోటుకే బుధవారం స్థాన చలనం చేశారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని తన చాంబర్‌లో 89 మంది కానిస్టేబుళ్లకు కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించి బదిలీ చేశారు. ఒకే పోలీసుస్టేషన్‌లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిబ్బంది జాబితాను సిద్ధం చేసి కౌన్సెలింగ్‌కు పిలిచారు. బదిలీల ప్రక్రియకు కొలమానమైన నిబంధనలు సిబ్బందికి ఎస్పి స్పష్టంగా వివరించారు. అనంతరం సీనియార్టీ ప్రకారం నిబంధనలు అనుసరించి సిబ్బంది కోరుకున్న చోటుకి బదిలీ చేశారు. పట్టణాల్లో పని చేస్తున్న వారిని రూరల్ పోలీసు స్టేషన్లకు, రూరల్ ఏరియాల్లో పని చేస్తున్న వారిని పట్టణ పోలీసుస్టేషన్లకు బదిలీ చేశారు. అదే నియోజకవర్గం కాకుండా ఇతర నియోజకవర్గాల్లోని పోలీసుస్టేషన్లకు అవకాశం కల్పించారు. మొత్తం 89 మంది కానిస్టేబుళ్లను బదిలీ చేస్తూ అక్కడికక్కడే బదిలీ ఉత్తర్వు, డిఒ ప్రతిని సిబ్బందికి అందచేశారు. నేటివిటీ, సర్వీసు వర్టికులర్స్‌లో సందేహాలున్న వారికి అక్కడికక్కడే సంబంధిత డిపిఒ సిబ్బంది చేత నివృత్తి చేసి కౌన్సెలింగ్ జరిపారు. బదిలీల ప్రక్రియ పారదర్శకంగా జరగడంతో సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బదిలీల కౌన్సెలింగ్ కార్యక్రమంలో అదనపు ఎస్పి డి.వి.రమణమూర్తి, జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ రవిరాంనాయక్, ఎస్పి సిసి ఆంజనేయప్రసాద్, డి.ఒ క్లర్క్ నందకుమార్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసులనాయుడు, గాండ్ల హరినాథ్ పాల్గొన్నారు. కానిస్టేబుళ్లకు పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించడంపై జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్ ఆధ్వర్యంలో సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

కౌన్సెలింగ్ ప్రక్రియకు హాజరైన కానిస్టేబుళ్లు

రీసర్వేకు సంబంధించి పనులను మొబైల్ యాప్‌లో సంబంధిత అధికారులు అప్‌లోడ్ చేయాలి

-ఫ్రీ హోల్డ్ రెండవ విడత రీసర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

విజయవాడ సిసిఎల్ఏ కార్యాలయం నుండి బుధవారం రెవెన్యూ సదస్సుల పిజిఆర్ఎస్, రీసర్వే, ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అదనపు సిసిఎల్ఏ నక్కల ప్రభాకర్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు సిసిఎల్ఏ నక్కల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రీసర్వేకు సంబంధించి మొబైల్ యాప్‌ను ఆర్ఎస్‌డిటిలు, విలేజ్ సర్వేయర్లు, విఆర్ఒలు లాగిన్ అయి ఈ సర్వేకు సంబంధించిన పనులను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేసేవిధంగా చూడాలని, తద్వారా ఈ సర్వే చేపడుతున్న పనులను, వాటి స్థితిగతులను తెలుసుకొనుటకు సులభతరంగా వుంటుందన్నారు. రెండో విడత రీసర్వేకు సంబంధించి గ్రామసభల ద్వారా ఎంపిక చేసి పూర్తిగా మండలానికి రెండు గ్రామాలను ఎంపిక చేసిన వెంటనే రీ సర్వే పనులు ప్రారంభించాలన్నారు. అలాగే భూముల రీసర్వేపై ప్రత్యేక శ్రద్ధ వహించి పకడ్బందీగా నిర్వహించాలని, నివేదికలు పంపాలని, నివేదికల ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం వహించకుండా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వక క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు తయారు చేసి పంపాలన్నారు. ఇందుకు ఆయా తహశీల్దార్, విఆర్ఓలు బాధ్యత నిర్వహించాలన్నారు. విలేజ్ బౌండరీ, గ్రౌండు బౌండరీ తప్పనిసరిగా చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కలెక్టర్ల సమావేశం తరువాత జిల్లాలో వున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏ విధంగా పరిష్కరించాలని ఒక వర్క్‌షాప్‌ను క్షేత్రస్థాయిలో నిర్వహించి వారి వద్దనుండి వచ్చిన సలహాలు సూచనలను తీసుకొని వాటిని పరిష్కరించేందుకు సిసిఎల్ఏకు పంపడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. అలాగే జిల్లాలోని ముగ్గురు బెస్ట్ తహశీల్దార్లు, డిటిలు, ఆర్ఐలు, విఆర్ఒలను గుర్తించి వారితో సమావేశాలను ఏర్పాటు చేసి ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు వారికి ఈ పనులను అప్పగించే విధంగా చూడాలని డిఆర్ఓను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మలోల, సర్వే ఏడి రూప్లనాయక్, పిజిఆర్ఎస్ తహశీల్దార్ వాణిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 02-04-2025 PM 10:03 Page 1

తహసీల్దార్ మునివేలును వెంటనే సస్పెండ్ చేయాలి... సిపిఎం

రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్

డి.హీరేహాళ్, ఏప్రిల్ 02 ప్రభాతవార్త:

డి.హీరేహాళ్ మండల తహసీల్దార్ మునివేలు రైతులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తు చిన్నచూపు చూస్తూ చులకనగా మాట్లాడుతున్నాడని, తహసీల్దార్‌ని వెంటనే సస్పెండ్‌చేయాలని సిపిఎం మండలకార్యవర్గ సభ్యులు ఎం.మల్లికార్జున డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ కళ్యాణదుర్గం ఆర్డీఓ. ఉత్తర్వుల మేరకు గొడిశెలపల్లి గ్రామంలో కుడ్లూరు పొలంలో సాగు చేస్తున్నటువంటి రైతులు ఎవరైతే ఉన్నారో వారి పొలంలోకి వెళ్లి వాళ్లు సాగులో ఉన్నారా లేదా అని పరిశీలించి అసైన్మెంట్ కమిటీలో పెట్టాలని తీర్మానించగా అందులో భాగంగా బుధవారం గొడిశెల పల్లి గ్రామంలో కుడ్లూరు పొలాల్లోకి వచ్చిన తహసీల్దార్ మునివేలు రైతులతో అసభ్యకరంగా మాట్లాడుతూ ఆ రైతులను నా ముందే పంచులు కట్టుకుంటావా పంచలు కిందకు దింపండి అని మాట్లాడుతూ మూసుకొని నేను చెప్పిందానికి సమాధానం చెప్పండి మీరు అని మాట్లాడుతూ సాగులో ఉండే టటువంటి రైతులను మీరు ఎక్కడ సాగులో ఉన్నారు, మీరు సాగులో ఉన్నట్టుగా నాకు కంటికి కనిపించడం లేదు, అని వాళ్ళను హేళన చేసి మాట్లాడుతూ ఎవరిదో భూమి మీరు చేసుకుంటే మీది అయిపోతుందా అని హేళన చేస్తూ ఒక విఆర్ఏను అత్యవసర పరిస్థితుల్లో ఫోన్లో మాట్లాడుతుండగా ఏమయ్యా మీకు బాగా బలిసింది, మీరు తాగొచ్చి ఉన్నారు, నా ముందే ఫోన్లో మాట్లాడుతారా మీకు కొవ్వు ఎక్కువైపోయింది, మీకు ఒక నెల జీతం కట్ చేసే గాని మీకు బుద్ధిరాదు అని కోపగించి విఆర్ఏని మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. రైతులు లేకపోతే తహసీల్దార్ లేడు అన్న విషయం ఆ తహసీల్దార్‌కు తెలియక పోయిందని, రైతులతో మమేకమై రైతులు కష్టాల్ని విని రైతులకు న్యాయం చేయాల్సినటఉవంటి ఒక తహసీల్దారే ఇలా రైతులతో అసభ్యకరంగా మాట్లాడటం ఇది చాలా అవమానకరమని, కావున డి.హీరేహాళ్ మండల తహసీల్దార్ మునివేలుని వెంటనే సస్పెండ్ చేయాల్సిందిగా కొరుతున్నామని, లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆ రైతులతో మమేకమై తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ మునివేలును సస్పెండ్ చేయాలని ధర్నా చేయడానికి కూడా సిపిఎం పార్టీ సిద్ధంగా ఉందని డిమాండ్ చేశారు.

వివాహంకు విరాళం వితరణ....

డి.హీరేహాళ్, ఏప్రిల్ 05 ప్రభాతవార్త:

విరాళం అందజేస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండిక్రిష్టప్ప ముస్లిం సోదరుడు పైగేరికి చెందిన విశ్రాంతి హమాలి మహబూబ్ సాబ్ కుమార్తె వివాహానికి విరాళం వితరణ చేశారు. బుధవారం రాయదుర్గం పట్టణంలోని వాల్మీకి సంఘం అధ్యక్షులు వారి స్వగృహంలో ఆ సేవాసమితి న్యాయ సలహాదారులు న్యాయవాధి రవిచత్ర, సభ్యులు అజయ్‌టైలర్ రఘు, ఆర్మీ విశ్రాంతి ఉద్యోగి వాల్మీకి జోగప్పలతో కలిసి విరాళం అందజేశారు. వాల్మీకి సంఘం అధ్యక్షులు, లక్ష్మినారాయణ హమాలి యూనియన్ సంఘం గౌరవాధ్యక్షులైన బండి నిరుపేద విశ్రాంతి హమాలి అయిన మహబూబ్‌సాబ్ కుమార్తె మెహర్ జ్ తేజ్ వివాహానికి రూ.5,100లు విరాళం అందజేశారు. విరాళం అందుకున్న ముస్లిం దంపతులు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం అందించినందుకు వాల్మీకి సంఘం అధ్యక్షులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కష్టపడి సంపాదించిన సొమ్ములో ఇతరులకు సహాయ సహకారాలు అందించి కుల మత రాజకీయాల కతీతంగా ఆయా సామాజిక వర్గాల్లో నిరుపేదలైన వారు అశించి ఆర్థిక సహాయం కోరితే కాదనకుండా సహాయం చేసే వ్యక్తిత్వం ఉన్న వ్యక్తిగా విరాళం అందుకున్న వారు వాల్మీకి సంఘం అధ్యక్షుడు బండిని కొనియాడారు. తాము వాల్మీకి సంఘం అధ్యక్షులను సంప్రదించి తమ కుమార్తె వివాహంకు ఆర్థిక సహాయం అందించాలని కోరిన వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించడం తమకెంతో ఆనందంగా ఉందని వారు వాల్మీకి సంఘం అధ్యక్షులు బండిని అబినందించారు.

భైరసముద్రం సచివాలయం ఆకస్మికంగా తనిఖీ

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 2 ప్రభాతవార్త

రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీవో

మండలంలోని భైరసముద్రం సచివాలయంలో బుధవారం ఎంపీడీఓ నంద కిషోర్ ఆకస్మిక తనిఖీ చేశారు ఉద్యోగుల హాజరు రికార్డులను పరిశీలించారు అనంతరం సిబ్బంది కి ప్రభుత్వం చేపట్టిన అన్ని సర్వే లు వేగవంతం చేయాలని సూచించారు. సచివాలయ ఉద్యోగులు ప్రతిరోజుహాజరుకావాలని అన్నారు సచివాలయం కు సంబంధించిన గ్రామాలలో తాగునీటిఎద్దడి లేకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ప్రభుత్వం చేపట్టిన ప్రతి సర్వేను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పెన్షన్ వస్తున్న దానిపై వార్తాపత్రికల్లో వచ్చిన దానిపై వివరణ ఇస్తూ మండల వ్యాప్తంగా ఆశ వర్కర్లకు 9 మందికి పెన్షన్ వస్తున్నట్లు వాటిని వెంటనే నిలబదల చేయాలని సిబ్బందికి సూచించినట్లు తెలిపారు.

కార్మికుల కృషి అభినందనీయం

- సిఎంఇ మధుసూదన్‌రావు

గుత్తి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

వర్క్‌షాపు ప్రారంభిస్తున్న దృశ్యం

గుత్తి డీజిల్ షెడ్‌లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల కృషి అభినందనీయమని దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ షీట్ మెకానికల్ ఇంజనీర్ మధుసూదన్‌రావు అభినందించారు. బుధవారం ఆయన గుత్తి రైల్వే డీజిల్ షెడ్‌లో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన వర్క్‌షాప్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం యార్డ్‌తో పాటు ఇంజన్లను పరిశీలించారు. తదుపరి పురాతన శ్రీగౌతమేశ్వర ఆలయంలో ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. తదుపరి కార్మికులకు 30 వేల రూపాయల మేర నగదు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిఎంఇలు మణికుమార్, ప్రమోద్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. 24 సంవత్సరాల క్రితం స్థానికంగా డీజిల్‌షెడ్ సీనియర్ డిఎంఇగా విధులు నిర్వహించి ఉన్నత స్థాయి అధికారిగా రావడం తమకు ఆనందదాయకమని స్థానిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు ఆయనకు వినతి పత్రాలను అందచేశారు.

రాగిమేకలపల్లి, ఎర్రబల్లి గ్రామాల్లో దానిమ్మ తోటలను పరిశీలించిన పిడి

- రైతు గంగాధర్‌రెడ్డికి పలు సూచనలు ఇచ్చిన జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ చంద్రశేఖర్‌రెడ్డి

గోరంట్ల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

దానిమ్మ తోటను పరిశీలిస్తున్న పిడి

మండలంలోని కొండాపురం పంచాయతీ పరిధిలోని రాగిమేకలపల్లి గ్రామంలోని ఆదర్శ రైతు గంగాధర్‌రెడ్డికి చెందిన దానిమ్మ తోటను జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ పిడి చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. అలాగే నార్సింపల్లి పంచాయతీ పరిధిలోని ఎర్రబల్లి గ్రామంలో ఆదర్శ రైతు పద్మనాభరెడ్డికి చెందిన దానిమ్మ తోటను సైతం పిడి చంద్రశేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ ఆఫీసర్ తోటను పరిశీలిస్తూ పంట అధిక దిగుబడికి సంబంధించి రైతులకు పలు సూచనలు ఇచ్చారు. పూత దశ నుండి సస్యరక్షణ దశల వారీగా వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

ఎస్‌విజిఎం ప్రిన్సిపాల్‌గా డాక్టర్ టి.శైలజరాణి

బాధ్యతలు చేపడుతున్న డాక్టర్ టి.శైలజరాణి.

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 02 ప్రభాతవార్త:

పట్టణంలోని ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళ్యాణదుర్గం నూతన ఎఫ్ఏసీ ప్రిన్సిపాల్‌గా సీనియర్ అధ్యాపకులు డాక్టర్ టి.శైలజరాణి బుధవారం బాధ్యతలు తీసుకొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాలలో అకాడమిక్ మరియు నాన్ అకాడమిక్ అంశాలను దృష్టిలో ఉంచుకొని, కళాశాల మరియు విద్యార్థుల అభ్యున్నతికి పాటు పడుదామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి, అధ్యాపకులు శేషయ్య, శ్యామ్‌ప్రసాద్, జోష్ణ, సూర్యనాగిరెడ్డి, కవిత, ప్రభావతి, చాముండేశ్వరమ్మ, రాధాకృష్ణ, అధ్యాపకేతర సిబ్బంది మహ్మద్ ఆలీ, రామకృష్ణ, ఓబేదుల్లా తదితరులు పాల్గొన్నారు.

హార్టికల్చర్ రాష్ట్ర సదస్సును జయంప్రదం చేయండి- సిపిఐ

కరపత్రాలు విడుదల చేస్తున్న సిపిఐ నాయకులు

రాయదుర్గం, ఏప్రిల్ 02 ప్రభాతవార్త:

ఈ నెల 8వ తేదీన అనంతపురంలో జరిగే హార్టికల్చర్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు ఎం.నాగార్జున పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో హార్టికల్చర్ రాష్ట్ర సదస్సు కరపత్రాలను సిపిఐ నాయకులతో కలిసి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్గా ప్రకటించిందని, వెనుకబడిన, కరువు పీడిత ప్రాంతంగా ఉన్న ఉమ్మడి అనంతపురం జిల్లాలో మామిడి, అరటి, చీని, బత్తాయి, దానిమ్మ, టమోట, మిర్చి, కూరగాయలు, పూలు తదితర పంటలకు కేంద్రంగా ఉన్నదన్నారు. రాష్ట్రంలో ఉద్యాన పంటలకు అనువైన భూములు, కష్టపడి పండించే రైతులు ఉన్నా సాగునీటి వనరులు కరువైనాయని, పండించిన పంటలకు మద్దతు ధరలు లేవని, పంట ఉత్పత్తులు నిల్వ చేసుకునేందుకు కోల్డ్ స్టోరేజ్లు, గోడౌన్లు వసతులు మృగ్యం, ప్రాసెసింగ్ యూనిట్లు మరియు అమరెంద్ర పరిశ్రమలు స్థాపన జరగాలన్నారు. పంటలు ధరలు పొందడానికి ఇతర ప్రాంతాలకు పంపడానికి రవాణా సౌకర్యం లేదని, ఎగుమతులు చేయడానికి సరైన రవాణా లేదన్నారు. 90శాతం వరకు సబ్సిడితో మైక్రో ఇరిగేషన్ పథకాలు అందించేందుకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువు సీమలో జలసిరి పథకం ద్వారా అవసరమైన రైతులందరికి 800అడుగుల వరకు ఉచితంగా వేయ్యాలని, ప్రతి గ్రామంలో రైతు సేవా కేంద్రాలకు అనుబంధంగా గోల్డ్ స్టోరేజీ నిర్మాణం జరగాలని, ఊరు పంటలు వేసుకునేందుకు వీలుగా భూసార పరీక్షలు మంరియు బోరుబావి ఉన్న రైతులకు నీటి సరఫరా నిర్వహించి ఉచిత పత్రాలు అందించాలన్నారు. చిన్న, సన్నకారు, పేద రైతులకు కూరగాయల పంటలు విత్తనాలు 75శాతం సబ్సిడిపై ఇవ్వాలని, పండ్లతోటల పెంపకంలో కొమ్మ కత్తిరింపుల కొరకు కత్తెర్లు, పూనింగ్, చిక్కాలు అందించాలన్నారు. కూరగాయ పంటల విస్తరణలో బాగంగా శాశ్వత పందిర్లు మరియు తాలా పందిర్లకు 75శాతం రాయితీ ఇవ్వాలన్నారు. తదితర సమస్యలత పరిష్కారం కోసం ఈ నెల 8వ తేదీన అనంతపురంలో ఉద్యాన రైతుల సదస్సులో రైతాంగం పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్రేష్, తాలుకా ఏపి రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు, తిప్పేస్వామి, సిపిఐ మండల కార్యదర్శి దుర్గన్న, గాంధీనగర్ కాలనీ శాఖ రుద్ర, రామంజి తదితరులు పాల్గొన్నారు.

అక్కమాంబ అమ్మవారి హుండి లెక్కింపు...

ఎమ్మెల్యే ఆదేశాలతో మొట్టమొదటి సారిగా ఆలయ కమిటి, మీడియా, సిసికెమరాల ఆధ్వర్యంలో హుండి లెక్కింపు.

రూ.3,35,625 ఆదాయం వచ్చిందన్న కమిటి సభ్యులు.

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 02 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం పట్టణంలో వెలసిన శ్రీ అక్కమాంబ అమ్మవారి హుండిని బుధవారం లెక్కించారు. భక్తుల నుండి వచ్చిన విరాళాలు 3,35,625రూపయాలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటి ఛైర్మెన్ జి. పద్మావతి తెలిపారు. మునుపెన్నడు లేని విధంగా కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాలతో మీడియా మరియు సిసి కెమరాలు, ఆలయ కమిటి సభ్యులు సమక్షంలో హుండి లెక్కింపు చేపట్టడం విశేషం. ఈ విధానం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అమ్మవారి హుండిలో వెండి గొడుగులు 70, వెండి అమ్మవారి రూపాలు 02, నాగపడగలు 03, ఉయ్యాలాలు 04 వచ్చినట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపి.రమేష్, ఆలయ ఛైర్మెన్ పద్మావతి, ఒంటిమిద్ది తలారి సత్త, కౌన్సిలర్ పిట్టి వెంకటేశులు, గొర్ల గోవిందు, గోపాల్, తిప్పేస్వామి, నాగన్న, నారాయణరెడ్డి, గోవిందరెడ్డి, తలారి ఈశ్వర్, నాగరాజు, మౌలింటి నాగరాజు, ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

హుండి లెక్కింపు నిర్వహిస్తున్న భక్తులు

6 న శ్రీ రాములవారి రథోత్సవం

హిందూపురం టౌన్ ఏప్రిల్ 02 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ సూగురు ఆంజనేయస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వవసునామ సంవత్సర శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఈనెల ఆరవ తేదీన రాములవారి రథోత్సవం, కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా ఆరవ తేదీ సాయంత్రం 4:30 గంటలకు ఉట్లపరుష, సాయంత్రం 6 గంటలకు లంక దహనం, ఏడవ తేదీ ఉదయం 10 గంటలకు పట్టాభిషేకం, సాయంత్రం ఐదు గంటలకు నిజ అశ్వవాహనం నగరోత్సవం, తోపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ పూజా కార్యక్రమాల్లో భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని శ్రీ సుగూరు ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

వక్ఫ్ సవరణ బిల్లుకు నిరసనగా భారీ ర్యాలీ నిర్వహించిన ముస్లిం సోదరులు.

పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు.

రాయదుర్గం, ఏప్రిల్ 02 ప్రభాతవార్త:

వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుకు నిరసనగా పట్టణంలోని ముస్లిం సోదరులు భారీ నిరసన చేసి ర్యాలీ నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం 3గంటల సమయంలో ఈ ర్యాలీ చేపట్టారు. పట్టణంలోని చామీయా చౌక్ మసీదు నుండి బళ్ళారి రోడ్డు, లక్ష్మిబజార్ మీదుగా తహసీల్దార్ కార్యాలయంకు చేరుకొని అక్కడ వినతిపత్రం సమర్పించారు. పార్లమెంట్‌లో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో బిల్లును ముక్త కంటంతో వ్యతిరేకిస్తున్నామని, బిల్లును తక్షణమే వెన్నక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ బిల్లు తమకు ఏమాత్రం ఆమోదం కాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

కిశోరీ వికాసం... బాలికల బంగారు భవిష్యత్ కు పునాది

కంబదూరు ఏప్రిల్ 02, ప్రభాతవార్త

కిశోరి వికాసం కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని కంబదూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఇన్ ఛార్జ్ సిడిపిఓ రాధమ్మ పేర్కొన్నారు. కంబదూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశపు భవనం నందు బుధవారం కిశోరీ వికాసం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అంతకమునకు శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీపీ లక్ష్మీదేవమ్మ, అధికారులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గూడన్న, ఇన్ ఛార్జ్ సిడిపిఓ రాధమ్మ మాట్లాడుతూ 11 నుంచి 18 ఏళ్ల బాలికలు చదువుపై దృష్టి పెట్టేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కిశోరీ దశలో ఉన్న బాలికలను గుర్తించి వారు సమాజంలో అనుసరించాల్సిన జాగ్రత్తల గురించి గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి చైతన్యం నింపాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు పద్మజ, సుశీలమ్మ, టీచర్ నారాయణ, సచివాలయ సిబ్బంది, అంగన్ వాడీ కార్యకర్తలు ,ఏఎన్ఎంలు తదితర అధికారులు పాల్గొన్నారు.

వైసిపి యువ నాయకుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

కణేకల్లు, ఏప్రిల్ 02 ప్రభాతవార్త:

మెట్టు విశ్వనాథ్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మండల వైసిపి నాయకులు.

రాయదుర్గం నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలను కణేకల్లు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కణేకల్లు మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి మెట్టు విశ్వనాథ్‌రెడ్డికి పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. అనంతరం కేక్‌కట్‌చేసి అందరికి పంచిపెట్టార. విశ్వనాథ్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మెట్టు విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ నన్ను ఆశీర్వదించడానికి వచ్చిన మీ అందరికీ నేను ఎంతో రుణపడి ఉన్నానని ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కణేకల్లు వైసిపి మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మారెంపల్లి నాగరాజు, రచ్చుమర్రి హల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ కార్యదర్శిలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆర్డిఓ వసంతబాబు

బెలుగుప్ప, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఆర్డిఓ వసంతబాబు

మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజు అకస్మాత్తుకంగా కళ్యాణదుర్గంరీజనల్ ఆఫీసర్ వసంత్ బాబు పంచాయితీ కార్యదర్శిలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. గ్రామ సచివాలయం, వార్డు సచివాలయంలో పని చేస్తున్న పంచాయితీ కార్యదర్శిలు 14 సర్వేల యాప్‌పై రోజూ గ్రామ పంచాయితీల్లో పని చేసే పనిపై బెలుగుప్ప మండలం తక్కువ సర్వేలే తేలినందువల్ల ఈ సర్వేలో వెయ్యికిగాను పెండింగ్ వర్క్స్‌పై రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు చెందిన 375, ఎన్ఆర్‌జిసిపై 298, ఆరోగ్యశ్రీ 275 వెనుకబడి ఉన్నందు వల్ల ఈ యాప్ సర్వేలను డైలీ పని చేయాలని పంచాయితీ కార్యదర్శిలకు ఆదేశించారు. అందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఆరోగ్య కేంద్రాన్ని త్వరలో ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రాథమిక ఆసుపత్రి కొన్ని మైనర్స్ రిపేరేలు ఉండటం వల్ల ఆలస్యమైందని డాక్టర్ ప్రియాంక తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు షర్మిల, ఎంపిడిఓ లక్ష్మినారాయణ, ఇఆర్‌డిఓ నాగేశ్వర శాస్త్రి, పంచాయితీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

మాబూకు సిఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం

బెలుగుప్ప, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



చెక్కును అందజేస్తున్న పయ్యావుల శ్రీనివాసులు

బెలుగుప్ప మండల పరిధిలో ఆవులన్న గ్రామానికి చెందిన దూదేకుల మాబుకి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.2.25 లక్షలు చెక్కును మాబూకి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచు రామ్మోహన్‌చౌదరి మాట్లాడుతూ.. మాబూకి కొన్ని సంవత్సరాల కింద వెన్నముఖ విరగడంతో మంచానికే పరిమితం కావడంతో సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థికంగా సాయానికి తోడ్పడుతుందని తెలిపారు.

ఉరుముల కళాకారులను ఘనంగా సన్మానించి రూ.లక్ష అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని

ఉరుముల కళాకారులకు రూ.లక్ష నగదును అందిస్తున్న ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 02 ప్రభాతవార్త:

గత వారం రోజులుగా జరుగుతున్న కళ్యాణదుర్గం ప్రజల ఆరాధ్య దైవం అక్కమాంబ జాతర సందర్భంగా ఉరుముల కళాకారులు తమ కళను అద్భుతంగా ప్రదర్శించారని అందుకు వారిని ప్రజావేదిక వద్ద ఘనంగా వారిని సన్మానించి వారికి ప్రోత్సాహకంగా రూ.లక్ష నగదును ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అదజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వైపి.రమేష్, అక్కమాంబ ఆలయ కమిటి ఛైర్మెన్ పద్మావతి, మాజీ ఆలయ కమిటి ఛైర్మెన్ గొర్ల గోవిందరాజులు, మాజీ కౌన్సిలర్ గోపాల్, కోనంకి రాజశేఖర్, గోళ్ల రమేష్, గోళ్ళ బొజ్జన్న, మాజీ జడ్పిటిసి కొల్లాపురప్ప, మల్లికార్జున, మల్లిపల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎండలో బయట తిరిగే సమయంలో జాగ్రత్తలు పాటించండి

- మోపిడి గ్రామంలో ప్రజలకు వడదెబ్బపై అవగాహన కార్యక్రమం

ఉరవకొండ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

వడదెబ్బపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఎండ తీవ్రత రోజు రోజుకూ పెరుగుతోందని బయట తిరిగే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని రాకెట్ల పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.ఎండీ.షఫీ, సూపర్‌వైజర్ జి.శేఖర్ సూచించారు. మండల పరిధిలోని మోపిడి గ్రామంలో బుధవారం ప్రజలకు వడదెబ్బపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయట ఎండలో తిరగరాదని, ఎక్కడికైనా వెళ్లే సమయంలో వెంట నీరు తీసుకెళ్లాలని, నల్లటి దస్తులు ధరించరాదని, కాలికి చెప్పులు, తలకు టోపీ లేక తలపాగా ధరించాలని సూచించారు. ఎక్కువ సమయంలో ఎండలో పనిచేసిన సమయంలో ఎవరికైనా తలనొప్పి, తల తిరగడం, నీరసం, జ్వరం, నాలుక ఎండిపోవడం, స్పృహ కోల్పోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే చెట్టునీడకు తరలించి ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి తరలించాలని సూచించారు. వేసవి కాలంలో గృహంలో లభించే ద్రవపదార్థాలు బాగా తీసుకోవాలని, పుచ్చకాయ, కొబ్బరి బోండం లాంటి అధిక నీరుగల వాటిని తీసుకోవాలని సూచించారు. అవగాహన అనంతరం వడదెబ్బకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో హెబ్జిబా, ఏఎన్ఎం అనూష, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పని ఒత్తిడిని తగ్గించండి

- మండల పరిషత్ అధికారికి కార్యదర్శిల వినతి

బెలుగుప్ప, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ఎంపిడిఓకి వినతిపత్రం అందజేస్తున్న పంచాయితీ కార్యదర్శిలు

బెలుగుప్ప మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయితీ కార్యదర్శిలు పని ఒత్తిడిని తగ్గించండని మండల పరిషత్ అధికారి లక్ష్మినారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శిలు మాట్లాడుతూ.. గ్రామ సచివాలయం, వార్డు సచివాలయంలోపని చేసే పంచాయితీ కార్యదర్శిలు రోజు 14 యాప్స్‌పై రీసర్వేచేసి రోజు ఉన్నతాధికారులకు పంపించడం చాలా కష్టసాధ్యమైందని, ఈ పని ఒత్తిడి వల్ల పంచాయితీ కార్యదర్శిలు మనోవేదనకు గురవుతున్నారని, కావున మండలంలో పని చేస్తున్న రెవెన్యూ డిపార్ట్‌మెంట్, మండల పరిషత్ కార్యదర్శికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న ఎవరి పనులు వారు చేస్తే పని ఒత్తిడి తగ్గుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శిలు వర్ల శంకర్, శ్రీరాములు, జగదీష్, ఉమాదేవి, పాండు, అశోక్, శివరంజని, సోబన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా బట్టీలపై దాడులు చేసిన ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు

బెలుగుప్ప, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

నాటుసారా బట్టీలను పగలగొడుతున్న ఎక్సైజ

03ATP02_03ATP02.qxd 02-04-2025 PM 11:30 Page 1

సమస్యల పరిష్కారానికి ఫ్యాప్టో ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

రాష్ట్ర ఫ్యాప్టో కమిటీ పిలుపుమేరకు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్, సెక్రటరీ జనరల్ పురుషోత్తం, జిల్లా ఫ్యాప్టో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏప్రిల్ 2వ తేదీన కలెక్టరేట్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మండుటెండలను ఏమాత్రం లెక్కచేయకుండా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆర్థిక ఆర్థికేతర సమస్యల మీద ప్లకార్డులతో నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస్‌నాయక్, సెక్రటరీ జనరల్ పురుషోత్తం, ఫ్యాప్టో కమిటీ సభ్యులు, మద్దతు తెలిపిన వివిధ సంఘాల నాయకులు మాట్లా డుతూ..12 లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు సంబంధించి 11వ పిఆర్సి డి.ఎ. సరెండర్ లీవ్ బకాయిలు, సి.పి.ఎస్.ఉద్యోగుల బకాయి లు దాదాపు 30 వేల కోట్లు ఉన్నాయని ఇప్పటికి ప్రభుత్వం రెండు విడతలుగా కేవలం 7300 కోట్లు బకాయిలు మాత్రమే చెల్లించిందని ఇంకా దాదాపు 23 వేల కోట్ల బకాయిల చెల్లింపు పై ప్రభుత్వ కార్యాచరణ ప్రకటిం చాలని, 11వ పిఆర్సి కమిషన్ కాలపరిమితి గడువు ముగిసి 21 నెలలు అయినదని కూట మి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు అయినా కూడా 12 వ వేతన సవరణ కమిటీ మీద నూతన ప్రభుత్వము ఎలాంటి దృష్టి సారించక పోవడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శన మని.. ఉద్యోగ ఉపాధ్యాయుల ఆత్మగౌరవం దెబ్బతిని అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. 11వ పి.ఆర్.సి బకాయిలు,పెండింగ్లో ఉన్న డి.ఎ.బకాయిలు మరియు, సంపాదిత సెలవుల ఎన్కాష్మెంట్ బకాయిలు, ఏపీ.జి.ఎల్.ఐకి సంబంధించిన బకాయిలు ఇవ్వడానికి ఒక రోడ్ మ్యాప్ ను ప్రకటించాలని డిమాండ్ చేయ డం జరిగినది. నూతన ప్రభు త్వం వెంటనే 12వ పిఆర్సి కమిషన్ ను ఏర్పాటు చేసి కనీసం 30 మభ్యం తర భృతిని ప్రకటించాలి. 2024 నుండి ఇప్పటివరకు మూడు కొత్త డీఏలు పెండింగ్ ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలి. స్థానిక సంస్థలలో పనిచేస్తూ కోవిడ్ సమ యంలో మరణించిన ఉద్యోగ ఉపా ధ్యాయుల వారసులకు కారుణ్య నియామకాలను కలెక్టర్ ఫూల్ నుండి చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్, సెక్రటరీ జనరల్ పురుషోత్తం, కో చైర్మన్లు ఓబులేషు, లింగమూర్తి, డిప్యూటీ సెక్రటరీ జనరర్లు గోవిందరాజులు, రమణాండ్డి, వెంకటేష్, సెక్రటరీ రత్నం, ట్రెజరర్ రెహ్మాన్, ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు.. శ్రీనివాస్ రెడ్డి, సిరాజుద్దీన్, రామాంజ నేయులు, లింగమయ్య, గోపాల్ రెడ్డి, మల్లికార్జున, ఫ్యాప్టో సభ్య సంఘాల రాష్ట్ర నాయకులు సుబ్బయ్య, సూర్య డు, పాతిరెడ్డి, కులశేఖర్ రెడ్డి, నరసింహులు మద్దతు తెలిపిన శిదీ అసోసి యేషన్ అమరావతి సంఘాల నాయకులు అక్కులప్ప, గోవిందరెడ్డి తదితర సభ్య సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న ఫ్యాప్టో నేతలు

దురుసుగా ప్రవర్తిస్తున్న హెచ్ఎం పై చర్యలు తీసుకోవాలి
- డీఈఓకు హవలిగి ఎంపీపీ ఎస్ ఉపాధ్యాయుల ఫిర్యాదు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న విడపనకల్లు మండలం హవళిగి మండల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం బండారు నారా యణస్వామిపై చర్యలు తీసుకోవాలని ఆ పాఠశాల ఉపాధ్యా యులు మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులు మాట్లా డుతూ.... విడపనకల్లు మండలం హవలిగి మండల ప్రాథమిక పాఠశా లలో హెచ్ఎంగా పనిచేస్తున్న బండారు నారాయణస్వామి ఉపాధ్యాయులు కూర్చోవడానికి ఫర్నిచర్సు ఏర్పాటు చేయలేదని, ఉపాధ్యా యులకు డైరీలు, లెసన్ ప్లాన్స్, గ్రేడింగ్ రిజిస్టర్ భద్రపరచు కోవడానికి బీరువాలు ఏర్పాటు చేయలేదని, ఈ విద్యా సంవత్సరంలో వచ్చిన పాఠశాల గ్రాండ్‌లో ఆయన కేవలం చాక్ పీసులు మాత్రమే అందు బాటులో ఉంచు తున్నారన్నారు. మిగిలిన మొత్తాన్ని పాఠశాల అవసరాలకు వినియోగించడం లేదని ఆరోపించారు. మేము ఈ విషయాల పైన అడిగిన ప్పుడు నా వద్ద డబ్బు లేదు అంటూ బిగ్గరగా అరుస్తూ, అసభ్య పదజాలంతో ఉపాధ్యా యులను దూషించారన్నారు. మా పాఠశాలలో ఎండి ఎం కూడా నాణ్యతగా లేకుండానే విద్యార్థులకు పెడుతున్నారన్నారు. ఈ విషయాలను ఎంఈఓ శ్రీనివాసరావుకు తెలియజేశామన్నారు. కొన్ని సందర్భాల్లో హెచ్ఎం పాఠశాలకు మద్యం సేవించి వస్తారని, మా పాఠశాలలోని మహిళ ఉపాధ్యాయులను అవమానకరంగా మాట్లా డుతారని, వీటిని మీ దృష్టికి తీసుకు వస్తున్నామన్నారు. ఆయన దురుసు ప్రవర్తన వలన పాఠశా లలో ప్రశాంతంగా పనిచేయలేకపో తున్నా మన్నారు. కావున తమపై దయ వుంచి హెచ్ఎం పైన విచారణ జరిపించి మాకు, మా పాఠశాలకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాలలో పనిచేస్తున్న తొమ్మిది మంది టీచర్లు పాల్గొన్నారు.

హార్టికల్చర్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి
- జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దఫెదార్‌చిన్నప్ప యాదవ్

శింగనమల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

వెనుకబడిన ప్రాంతాలలో పండ్ల తోటల పెంపకాన్ని అభివృద్ధి చేస్తామని రాష్ట్రప్రభుత్వం హామీ ఇచ్చిందని అందులో భాగంగా జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా ఏర్పర్చడానికి విస్తృతంగా నిధులు విడుదల చేయాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దఫెదార్ చిన్నప్ప యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో హార్టికల్చర్ రాష్ట్ర సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 8వ తేది జిల్లా కేంద్రంలోని జడ్పిహాల్‌లో జరిగే హార్టికల్చర్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా మెట్ట ప్రాంతమని అందుకోసం నీటి తడులను తట్టుకునే పండ్ల మొక్కలను అభివృద్ధి చేయాలని నీటి ఎద్దడిని తట్టుకునే పండ్ల మొక్కలను అభివృద్ధి చేయాలని ఉద్యాన పంటలను రైతులు కష్టపడి సాగు చేసి పండ్లు, కూరగాయలు పండిస్తే గిట్టు బాటు ధర లేక కోల్డు స్టోరేజీలు లేక ధర గిట్టుబాటు కాకున్నా నష్టానికి అమ్ముకోవడం జరుగు తుందన్నారు. కావున రాష్ట్ర వ్యాప్తంగా రైతులు, కౌలు రైతులు హాజరు అవుతారని ఈ సదస్సుకి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రైతులందరూ హాజరై సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలో నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, చేనేత కార్మిక మండల కార్యదర్శి చేనేత మధు, రైతు సంఘం నాయకులు నారప్ప,చితంబరప్ప, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను పంపిణీ చేస్తున్న జిల్లా రైతు సంఘం నేతలు

తాండాలో నేడు మండల స్థాయి అధికారుల సమావేశం
- హాజరు కానున్న ఎస్టీ కార్పోరేషన్ ఈడి - ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాగలగుడ్డం తాండా గ్రామంలో నేడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలకు ఎంపి ఎలిమెంటరీ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు అందరూ హాజరు కావాలని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా షెడ్యూల్డ్ తెగల ఎస్టీ కార్పోరేషన్ ఇడి వి.రామాంజినేయులు, మండలప్రత్యేక అధికారి ఇఇ ప్రభాకర్‌రెడ్డి, తహశీల్దారు బ్రహ్మయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, తదితరులు హాజరు కావాలన్నారు.

మహిళలకు టైలరింగ్ శిక్షణ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సూచన మేరకు మండల కేంద్రంలోని అగ్రికల్చరల్ గోడౌన్‌లో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ప్రారంభిస్తున్నట్లు శిక్షణ దరఖాస్తుకు 400 మంది మహిళలు దరఖాస్తు చేసుకున్నారని, వారిలో మొదటి విడతగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు 65 మంది మహిళలకు, మధ్యాహ్నం నుంచి సాయంత్రం 60 మంది మహిళలకు డిఆర్‌డిఏ నుంచి వచ్చిన సిబ్బంది శిక్షణ ఇస్తారని ఈ శిక్షణ 3 నెలలపాటు కొనసాగుతుందని శిక్షణ కాలంలో 75 శాతం హాజరైన వారికి ఉచితంగా కుట్టుమిషన్ ఇవ్వడం జరుగుతుం దన్నారు.

99 శాతం పింఛన్లు పంపిణీ : ఏప్రిల్ 1, 2వ తేదీలలో రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు పంపిణీ చేసిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మొత్తం 6,307 పెన్షన్లు ఉద్యోగులందరి సహకారంతో 99.42 శాతంపంపిణీ చేసినట్లు ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు.

ఎంపిడిఓ భాస్కర్

అంకిత భావంతో పని చేస్తా..
- జగన్‌కు హృదయ పూర్వక కృతజ్ఞతలు : ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో స్వయంగా కలిసి వైఎస్ఆర్‌సిపి ఎన్ఆర్ఐ వింగ్ కోఆర్డినేటర్ పదవిని ఇవ్వడం పట్ల ఆలూరు సాంబశివారెడ్డి పుష్పగుచ్చం అందజేసి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ఆర్‌సిపి ప్రారంభమైన తొలి రోజు నుంచి జగనన్న నాయకత్వంపై నమ్మకం పెట్టుకుని నిరంతరంగా పార్టీ కార్యచరణల్లో పాల్గొంటూ అంకిత భావంతో పని చేశానన్నారు. తన రాజకీయ జీవితం మొత్తాన్ని అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిప్రజా సంక్షేమ దిశలో సాగించిన ప్రజా పోరాటంలో అంకితం చేశానన్నారు. ఈ బాధ్యత నాకు పెద్ద గౌరవంగా, అలాగే కొత్త బాధ్యతగా భావిస్తున్నానన్నారు. ఇప్పుడు ఎన్ఆర్ఐ వింగ్ బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రపంచ వ్యాప్తంగా వున్న వైఎస్ఆర్‌సిపి అభిమానులను ఒకే తాటిపైకి తీసుకురావడానికి అదే నిబద్ధతతో కష్టపడి పని చేస్తానని తెలిపారు.

వైఎస్.జగన్ మోహన్ రెడ్డితో ఆలూరు సాంబ శివారెడ్డి

పారిశుద్ధ్య లోపం.. గ్రామీణ ప్రజల పాలిట శాపం..?
- దోమల బెడద అధికమై ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామీణులు
- చోద్యం చూస్తున్న అధికారులు.. నివారణా చర్యలు శూన్యం

పామిడి, ఏప్రిల్ 02 ప్రభాతవార్త

డ్రైనేజీ అస్థవ్యస్థం పారిశుద్ధ్య లోపం గ్రామీణ ప్రజల పాటిట శాపంగా మారింది. డ్రైనేజీ వ్యవస్థ అద్వాన్నంగా తయారై మురుగునీరు రోడ్లపై పొరుళుతుండటం ఎక్కడికక్కడ చెత్తాచెదారు పేరుకుపోవటం ఫలితంగా గ్రామాల్లో దోమల బెడద అధికమైంది. ప్రజాసంక్షేమం అభివృద్ధికి పాటుపడు తాం.. ఎక్కడి సమస్యలకు అక్కడే పరిష్కారం చూపిస్తాం.. ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల ధరికి చేరుస్తామని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను నెలకొల్పినప్పటికీ అక్కడి ఉద్యోగులు విధులకు సమయపాలన పాటించకపోవటం.. అసలు వారెక్కడుంటారో తెలియని పరిస్థితులు నెలకొని సచివాలయాలు ఖాళీగా దర్శనమి స్తుండటం ద్వార ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోందన్నది పలువురి వాధన. గ్రామీణాభివృద్ధికి పాటుపడుతూ ప్రగతి బాట పయనింప జే స్తాం అంటూ పాలకులు ప్రకటిస్తున్నప్పటికీ గ్రామ పంచాయతీ, సచివాల య అధికారుల నిర్లక్ష్యానికి అభివృద్ధి మాట దేవుడెరుగు కానీ పారిశుద్ధ్య లోపం

డ్రైనేజీ అస్థవ్యవస్థం కారణంగా గ్రామాలు రోగాలకు నిలయంగా మారిపోయి ప్రజారోగ్యం క్షీణించే ప్రమాదముందన్న అభిప్రా యాలు వ్యక్తమవుతున్నాయి. ఎక్కడచూసినా పారిశుద్యం లోపించ డ్రైనేజీ అస్థవ్యవస్థంగా మారిపోయి మురగునీరు సైతం రోడ్లపై పొర్లుతుండటం కారణంగా దోమలు విజృంభిస్తూ దుర్వాసన వెదజల్లుతున్నా నివారణ చర్యలు చేపట్టాల్సిన సంబందిత అధికారులు గ్రామాల వైపు కన్నెత్తి చూడటం లేదన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. అపరిశుభ్రతకు కేరాఫ్ అడ్రస్‌గా మారిపో యి ప్రజారోగ్యాలకు ప్రమాదం ముంచుకొస్తుందని అనేకమార్లు సంబందిత అధికా రుల దృష్టికి తీసుకెళ్ళినా కనీసం అక్కడి ప్రాంతాలను పరిశీలించిన పాపాన పోలేదని గ్రామీణులు వాపోతున్నారు. ప్రభుత్వం పారిశుద్ధ్య నిర్మూలన.. దోమల నివారణ,, ప్రజారోగ్యాల పరిరక్షణ కోసం రూ.లక్షలు వెచ్చిస్తు న్నప్పటికీ అలాంటి కార్యక్రమాలు ఏమాత్రం కానరాకపోవటం గమనించదగ్గ విషయం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో ఎప్పటికప్పుడు పేరుకుపోయిన పారిశుద్ధ్యాన్ని తొలగించి అస్థవ్యస్థంగా మారిన డ్రైనేజీ నిర్మూలనకు చర్యలు చేపడుతూ బ్లీచింగ్ పైడర్‌ను చల్లించి క్లోరిన్ స్ప్రే చేయిస్తూ మురుగునీటి గుంతల్లో వేస్టుఆయిల్, లయిల్‌బాల్స్ వేస్తూ దోమల నివారణకు ఫాగింగ్ చేపడుతూ ప్రజారోగ్యాలను కాపాడాల్సిన అవసరం ఎంతైనావుంది.

పలు గ్రామాల్లో రోడ్లపై పొంగిపొర్లుతున్న మురుగునీరు.

రోడ్డు ప్రమాదంలో టిడిపి నాయకునికి తీవ్ర గాయాలు

శింగనమల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మండలపరిధిలోని సోదనపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయ కుడు అట్టె రామాంజి నేయులుకు రోడ్డుప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానిక పోలీసులు తెలిపిన వివాలర మేరకు బుధవారం అట్టె రామాంజినేయులు సోదనపల్లి నుంచి శింగనమల మీదుగా అనంతపురంకు వెళ్తుండగా అనంత పురం నుంచి తాడిపత్రికి వెళ్తున్న కారు శింగనమల మరువకొమ్మవద్ద జాతీయ రహదారిపై అట్టె రామాంజినేయులు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయని, వెంటనే స్థాని కులు జిల్లా కేంద్రంలోని పావని ఆసు పత్రికి చికిత్స నిమిత ం తీసుకెళ్లినట్లు, అయితే వైద్యులు పరీక్షించి కాలుకి, చేయికి గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కొరకు కుటుంబ సభ్యులు బెంగుళూరుకు తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అట్టె రామాం జనేయులు (ఫైల్‌ఫోటో)

ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి
వైద్యులందరూ నిర్ణీత సమయంలో తమ విధులకు హాజరుకావాలి - రోగులకుపెట్టే భోజన నాణ్యతను స్వయంగా తిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

అనంతపురం వైద్యం ఏప్రిల్ 02 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు వైద్యులందరూ నిర్ణీత సమయంలో తమ విధులకు హాజరుకావాలని పనివేళల్లో అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వైద్యాధికారులను ఆదేశించారు . బుధవారం స్థానిక అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మరియు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అన్ని విభాగాల అధిపతులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్యులందరూ తమవృత్తి ధర్మాన్ని విస్మరించరాదన్నారు. వైద్యులందరూ నిర్ణీత సమయంలో తమ విధులకు హాజరుకావాలని , పనివేళల్లో అందుబాటులో ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని అన్నారు. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ అకడమిక్ యాక్టివిటీకి పూర్తి బాధ్యత వహిస్తారన్నారు.రోగి సంరక్షణకు సంబంధించి మొత్తం బాధ్యతలను సూపరింటెండెంట్ నిర్వహిస్తారన్నారు. అన్ని విభాగాధిపతులు అందరూ తమ సహకారాన్ని అడ్మినిస్ట్రేటర్‌కు అందించే విధంగా సమన్వయంతో పనిచేయాలని అందరూ కలిసి ఒక టీం వర్క్ గా ప్రజల కోసం కోసంపనిచేయాలన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రభుత్వ సర్వజన వైద్యశాల లలో విభాగాధిపతులు తమ విభాగాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి పరిచేందుకు కృషి చేయాలన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాలకు మంజూరైన పీజీ సీట్లు సీనియర్ రెసిడెంట్ పోస్టులను భర్తీ చేయడానికి ప్రిన్సిపల్ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తమ డిపార్ట్‌మెంట్ అభివృద్ధి కోసం వారికి కావాల్సిన పరికరాలు, సిబ్బంది తదితర వివరాలను త్వరితగతిన అడ్మిని స్ట్రేటర్ అధికారికి అందజేయాలన్నారు. జిజిహెచ్ నందు ప్రతి విభాగంలో సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, వాటికి సంబంధించిన నివేదికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. వైద్య శాఖలో ఉన్నటువంటి ప్రతి విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించి వాటిని భర్తీ చేయుటకు కావలసిన నివేదికలను తయారు చేయాలన్నారు.ప్రజలకు సేవలు అందించడంలోఎంతో ముఖ్యమైన స్థానం జిజిహెచ్‌కు ఉన్నదని , గౌరవ ఆరోగ్య శాఖ మంత్రివర్యులు ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని ఇంకా చొరవ తీసుకొని పనిచేయాల్సి ఉంటుందన్నారు.వైద్య శాఖలోని వివిధ విభాగాలలోని శాఖధిపతులతో సమన్వయం చేసుకొని జిజి హెచ్ అభివృద్ధికి కృషి చేసిఅనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు.అభివృద్ధిలో భాగంగా వివిధ రకాల సమ స్యలు, అడ్డంకులు ఎదురైనా వాటిని అధిగమించి ప్రజలకు నాణ్య మైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నా రు.అధికారులు తాముపనిచేస్తున్న సమయంలో ఆసుపత్రుల్లోఎలాంటి మార్పులు తీసుకురావాలి, ఎలాంటి పరికరాలు తేవాలి అని ఒక నిర్ణయానికి వచ్చి వివిధ మార్పులను చేపట్టాలని తద్వారా ప్రజలకు వివిధ రకాల సేవలు అందుబాటులు తెచ్చే విధంగా ప్రయత్నం చేయాలని, మంచి నాయకత్వ లక్షణాలతో అంద ర్నీ సమన్వయంచేసుకొని లక్ష్ యాలు చేరుకునే దిశగా అడు గులు వేయాలన్నారు. వివిధ విభాగాలలో ఉన్నటువం టి హెచ్ఓడి లను గౌరవించి వారి సలహాలు,సూచనలు తెలుసుకుని వాటిని కార్యా చరణలో పెట్టే విధంగా చూడాలని మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, జి జి హెచ్ సూపరింటెండెంట్, అడ్మినిస్ట్రేటివ్ అధికారులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ జిజిహెచ్‌లో రోగులకు పెడుతున్న ఆహారాన్ని స్వయంగా తిని పరిశీలించా రు.అలాగే జననీ శిశు సురక్ష కార్యక్రమం ద్వారా అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి, భోజనం తయారీ కాంట్రాక్టర్ వీరికి అందిస్తున్న భోజనం కు సంబంధించిన బియ్యం, కూరగాయలు ఎక్కడినుంచి తెస్తున్నారని, రోగులు భోజనం చేసిన తర్వాత వారిఅభిప్రాయాలను తెలుసుకుంటున్నారా, ప్రతి రోజు భోజన నాణ్యతను పరిశీలిస్తు న్నారా, తదితర వివరాలను డైటీషియన్ రాజేశ్వరిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరిం డెంట్ వెంకటేశ్వరరావు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ మాణిక్యాలరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మల్లికార్జున రెడ్డి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి , సూపర్ స్పెషాలిటీ హాస్పి టల్ అన్ని విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, డాక్టర్లు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోగులకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూస్తున్న జిల్లా కలెక్టర్

స్థానిక సప్తగిరి సర్కిల్ లో రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ సవరణ బిల్లను వ్యతిరేకిస్తూ రాస్తారోకో

అనంతపురం ఏప్రిల్ 02: ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు లో కేంద్ర మైనారిటీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు. వక్ఫ్ సవరణ బిల్లు 2024 ను ప్రవేశపెట్టిన వాటిని వ్యతిరేకిస్తూ అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్ వద్ద యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ సి. జాఫర్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం రాస్తారోకో చేపట్టారు. నాలుగు కూడలి వద్ద చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి ముస్లిం మైనారిటీలు స్వచ్ఛందంగా మద్దతు పలికారు. ఈ సందర్భంగా కన్వీనర్ జాఫర్ మాట్లాడుతూ బిజేపి మతోన్మాదులు పార్లమెంట్ ను తప్పు దోవ పట్టించారని భారత రాజ్యాంగంలోని అధికరణ 25 ప్రకారం ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా నమ్మిన మతాన్ని స్వీకరించి. ఆచరించే హక్కు ఉందని ఆర్టికల్ 26 ప్రకారం ధార్మిక కార్య కలాపాల కోసం మత శాఖలను స్థాపించుకుని నిర్వహించుకునే హక్కు ఉందన్నారు. 1923, 1945 పూర్తి స్థాయి వక్ఫ్ చట్టం ప్రవేశ పెట్టారుని జాఫర్ తెలిపారు.1995,2010, 2013 లో సవరణ చేసారు. వక్ఫ్ ఆస్తులకు వివాదం వస్తే , హై కోర్టు న్యాయ మూర్తి నియమించిన ట్రిబ్యునల్ కు ఉందన్నారు. ఇప్పుడు ఈ బిల్లులో కలెక్టర్లకు అధికారం ఇచ్చారు .దేశ వ్యాప్తంగా ఎనిమిది లక్షల 72 వేల కోట్ల రూపాయలు ఆస్తులున్నాయని ఈ ఆస్తులను క్రమబద్ధీకరణ చేసుకుని కుట్ర దాగి ఉందని జాఫర్ ఆవేదన వ్యక్తం చేశారు.వక్ఫ్ అంటే ధర్మ సొత్తు , శరియత్ పరిభాష లో ఒకరి ఆస్తి హక్కులు వొదులుకుని దైవానికి దఖలు పరచటానికి వక్ఫ్ అంటారు .. వారసులకు కూడా హక్కు ఉండదని..ప్రవక్త ముహమ్మద్ కాలం నుండి ఆచరణాలో ఉందిని .. ముస్లిమేతరులు వక్ఫ్ చేయటానికి అర్హులు కారు అన్నపుడు , వక్ఫ్ బోర్డు లో ముస్లిమేతరులు సిఈఓలు గా అర్హులు ఎలా అవుతాం ని ప్రశ్నించారు. ఇదిము మ్మాటికి రాజ్యాంగ విరుద్ధమ న్నారు. ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని జాఫర్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. నారాయణస్వామి, దర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు సి. లింగమయ్య, బి.రమణ, రాజేష్ గూడ్, ఇన్సాఫ్ జిల్లా కన్వీనర్ బంగారు బాషా, నగర సహాయ కార్యదర్శి అల్లిపీరా, నగర కార్యవర్గ సభ్యులు వీకే కృష్ణ,ఎం .శ్రీనివాసులు, ఇన్సాఫ్ నగర కార్యదర్శి ఖాజా, ఏఐటీయూసీ జి.దుర్గ, రాజు,నాగేంద్ర, అనంతపురం అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు దాదా గాంధీ, నగర మేయర్ వశము, వైసీపీ నాయకులు నధీమ్, ఫయాజ్, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు

నగరంలో ఉన్న పవర్ బోర్స్ హ్యాండ్ బోర్స్ పరిశీలించిన నగర కమిషనర్ బాలస్వామి

అనంతపురం ఏప్రిల్ 2 ప్రభాతవార్త

అనంతపురం నగరపాలక సంస్థ నగర కమిషనర్ బాలస్వామి, ఎస్ ఈ చంద్రశేఖర్ తో కలసి బుధవారం నగరంలో ఉన్న ఆసార్ వీధి, మున్నా నగర్ పాతూరు లో ఉన్నటువంటి పవర్ బోర్స్,హ్యాండ్ బోర్స్ పరిశీలించడం జరిగింది.నగరంలో మొత్తం పవర్ బోర్స్199 ఉన్నాయి వాటిలో 185 రన్నింగ్ లో ఉన్నాయి మిగతా రిమైనింగ్ 14 కూడా రిపేరీ చేయించమన్నారు మరియు హ్యాండ్ బోర్స్ 224 ఉన్నాయి వాటిలో 214 రన్నింగ్ లో ఉన్నాయి మిగతా 10 డ్రై అయినవి అని ఎస్ ఈ కమిషనర్కు తెలియజేశారు.ముఖ్యంగా ఎండాకాలం అయినందున నీటి ఎద్దడి రాకుండా ఉండడానికి కోసం ముందస్తు ప్రణాళికలో భాగంగా నగరంలో చిన్ని చిన్ని వీధుల్లో, స్లమ్ముల్లో మరియు పార్కులలోని ఉన్నటువంటి పవర్ బోర్స్ కానీ, హ్యాండ్ బోర్స్ కానీ ఎక్కడైనా పాడైపోయిన వాటిని వెంటనే వాటిని సరి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.తర్వాత జూనియర్ కాలేజ్ వద్ద, గుత్తి రోడ్డు వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ నందు ఉదయం అల్పాహారం పంపిణీని పర్యవేక్షించడం జరిగినది .అన్నా క్యాంటీన్ల నందు పరిసరా

పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తను విస్మరించొద్దు

మన ప్రభుత్వ అభివృద్ధితో మరో రెండేళ్లలో వైసిపి జెండా కనుమరుగవుతుంది... ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 02 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీకి కష్టపడే కార్యకర్తలుఉ ఉండటం వారి కోసం తెలుగు దేశం పార్టీ కూడా కార్యకర్తల సంక్షేమం కోసం ప్రత్యేక నిదిని ఏర్పాటు చేయడం చాలా గర్వకారణమని ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు పేర్కొ న్నారు. బుధవారం ప్రజా వేదికలో భాగంగా నియోజకవర్గంలోని శెట్టూరు, బ్రహ్మసముద్రం మండల అధ్యక్షులు టిఆర్ తిప్పేస్వామి, పాలబండ్ల శ్రీరాములు, బూతు స్థాయి నాయకులతో సాధికార సర్వే అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బూతు లోను 60మందికి ఇద్దరు సాధికార మిత్రులను ఎంపిక చేయాల్సి ఉంటుం దని, అందులో కూడా ఒకరు మహిళ, ఒకరు మగ వారు ఉండాల్సి ఉంటుందని తెలిపారు. టిడిపి పార్టీ అంటేనే పార్టీ కోసం పనిచేసే నికార్స యిన కార్యకర్తలు ఉండటమని, కావున గ్రామాల్లో బూతుల వారిగా ఎలాంటి గ్రూపులు లేకుండా అందరికి న్యాయం చేసేలా చూడాలని తెలిపారు. గ్రామా ల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి ఒక్కరూ తప్పకుండా నమ్మిన కార్యకర్తల కుటుంబాలకు న్యాయం చేయాలని ఇదే మన ప్రియతమ నాయ కులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకే ష్ బాబు చెప్పడం జరగిందన్నారు. ప్రస్తుతం గ్రామాల బూతుల వారిగా ఓటర్ల లిస్టు ఇచ్చామని అందులలో ఓటర్ వెరిఫికేషన్ చేసి సాధికార మిత్రులను ఎంపిక చేయాలన్నారు. మన కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో మరో రెండ ేళ్లలో వైసిపి జెండా కూడా కనుమ రుగుఅవుతుందన్నారు. స్థానికంగా ఒక్క సర్పంచ్ పదవికి కూడా వైసిపి పార్టీకి రాదన్నారు. ఈ కార్యక్రమంలో మం డల నాయకులు, సర్పంచులు తిమ్మరాజు, సందీప్, మల్లికార్జున, మాజీ జడ్పిటిసి గురుప్రసాద్, మాజీ ఎంపిపి వన్నూరుస్వామి, బీసీసెల్ నాయకుడు నగేష్, జిల్లా అధికార ప్రతినిధి రామరాజు, గోళ్ళ రమేష్, మాజీ సింగల్ విండో ఉపాధ్యక్షుడు మారుతి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

హాజరైన తెదేపా నాయకులు, కార్యకర్తలు

పరిశ్రమల ఏర్పాటుకు భూములు పరిశీలన..!

మడకశిర టౌన్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త ,

మడకశిర మండల పరిధిలోని ఆర్ అనంతపురం గ్రామ సమీపంలో పరి శ్రమల ఏర్పాటు కోసం బుధవారం ఏపీఐఐసి చైర్మన్ మంతెన రామరా జు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ,సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ కుమార్, సువాన సోనీ, ఆర్డీవో ఆనంద్ కుమార్ మండల అధికారుల తో కలిసి భూములను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మా ట్లాడుతూ: కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, మడకశిర పర్యటనలో ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమం లో స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చొరవతో దాదాపు 4 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పరిశ్రమలు నెలకొల్పుతామని వర్షాలు లేక బీడు భూములుగా ఉండ డంవల్ల రైతులకు తీవ్రమైన నష్టం జరగడం వల్ల సోలార్ పార్క్ ఏర్పాటు చేస్తే రైతులకు ఎకరా కు 30 వేల చొప్పున సం వ త్సరానికి ఆదాయం వస్తు ందని తిశి॥ది చైర్మన్ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో రా ష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీ నారా యణ, డాక్టర్ సెల్ కృష్ణ మూర్తి, జిల్లా కురుబ అధ్యక్షులు గోవిం దప్ప నాయకులు పాల్గొన్నారు.

పరిశ్రమలకు భూముల మ్యాపులను పరిశీలిస్తున్న ఏపీఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జిల్లా కలెక్టర్ చేతన్ కుమార్,

వార్త విలేఖరి బి. శ్రీనివాసులు పై మాస్టర్ వీవర్ సిసి హరితోపాటు అనుచరుల దాడి - స్థానిక పోలీస్ స్టేషన్లోనే ఘటన

సోమందేపల్లి ఏప్రిల్ 2 ప్రభాతవార్త

సీనియర్ పాత్రికేయుడు వార్త విలేఖరి బి. శ్రీనివాసులు పై సోమందేపల్లికి చెందిన మాస్టర్ వీవర్ సిసి.హరి అతని అనుచరు లు అనిల్, రామంజి, పూజారి శం కర తో కలిసి సుమారు 50 మంది దాడికి పాల్పడ్డారు. స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం మధ్యాహ్నం ఉగాది పండుగ పర్వదిన సందర్భంగా జరిగిన ఒక సంఘటనపై ఎస్. ఐ రమేష్ బాబు ఇరు వర్గాలను పిలిచి విచారించడం జరిగింది. ఈ నేపథ్య ంలో వార్త కవరేజ్ కోసం పోలీస్ స్టేషన్కు వెళ్లి స్థానిక కానిస్టేబుల్ బ్రహ్మానం దరెడ్డిని, విలేకరైన నేను సంఘటన జరిగిన పూర్వపరాలను అడిగి తెలుసు కుంటుండగా, మాస్టర్ వీవర్ సి సి హరి, అతని అనుచరులు అనిల్, పూజారి శంకర, రామంజి తో పాటు మరో 50 మంది పోలీస్ స్టేషన్ ఆవరణలోనే పోలీసులు చూస్తుండగా వార్తను ఎందుకు కవర్ చేస్తా ఉంటూ దాడికి తెగబడ్డారు. ఈ విషయంలో పోలీస్ స్టేషన్లోని సీసీ కెమెరాలు మొత్తం అంతా రికార్డు అయి ఉంటుంది. పలు సందర్భాలలో సిసి. హరి అనే వ్యక్తి ఇదే పద్ధతిలో పత్రికలలో కొన్ని కథనాలు వాస్తవాలు ప్రకటించడంతో దాడులకు పాల్పడానికి ప్రయత్నించిన విలేకరులమైన మేము సామరస్యాన్ని పాటించి మిన్న కుండిపోయాం. కానీ ఈరోజు పదుల సంఖ్యలో పోలీసులు ఉండగా, పోలీసుల సమక్షంలోనే దాడి చేస్తూ అనుచరులను ఉసిగొలిపి ప్రాణాలు తీయడానికి ప్రయత్నించాడు. ఈ నేపథ్యంలో కవరేజ్ చేస్తున్న మరో విలేఖరి బెస్త శ్రీనివాసులు సెల్ ఫోన్ సీసీ.హరి, అనిల్ లాక్కొని పగలగొట్టడం జరిగింది. ఈ విషయమే ఈరోజు పాత్రికేయులు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రమేష్ బాబుకు ఫిర్యాదు చేయడం జరిగింది. విలేకరులమైన తాము వృత్తిలో అందర్నీ సమన్వయంతో చూస్తాం. ఏ ఒక్క రూ ఎక్కువ తక్కువ కాదు. మా వార్తల ప్రభావానికి సిసి. హరి పలు సందర్భాలలో తనకున్న డబ్బు మదంతో అనగదొ క్కాలని ప్రయత్నించడం ఎంతవరకు సబబు. పెనుగొండ సీఐ రాఘవన్ కు ఫిర్యాదు చేయడం జరిగి ంది. నిజా నిజాలు పరిశీలించి తప్పు మేము చేసి ఉంటే మమ్ములను శిక్షిం చండి. లేనిపక్షంలో అవతల వ్యక్తులు ఎంత పెద్దవారైనా, కోట్లకు పడగలెత్తిన న్యాయాన్ని బ్రతికించి శిక్షించాలని పత్రికా ముఖంగా దేశంలోని అత్యున్నత వ్యవస్థ పోలీస్ శాఖను మనసా వాచా కోరుకుంటున్నాం.

ఎస్ఐ రమేష్ బాబు పై తిరగబడ్డ సీసీ.హరి, అనుచరులు

పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరి పై దాడికి ప్రయత్నిస్తున్న సిసిహరి అతను అనుచరులు.

ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

- రెండు లక్షల ఖాతా భూముల సమస్యలను పరిష్కరించండి : జడ్పిటిసి ఉమేష్

అగళి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

కలెక్టర్ చేతన్ చడి చప్పుడు కాకుండా ఆకస్మికంగా తహశీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించడంతోపాటు సిబ్బంది హాజరు పట్టిని పరిశీలించారు. జడ్పిటిసి ఉమేష్ 2 లక్షల ఖాతాలు, ఉన్నత పాఠశాలలో ఎల్టి లైన్ తీగలను మార్చాలని వారి దృష్టికి తీసుకెళ్లారు. తహశీల్దారు కార్యాలయంలో కలెక్టర్ చేతన్తో ప్రభాతవార్త మాట్లాడుతూ.. రైతులకు వ్యవసాయ కార్డులను అందిస్తున్నారని అసైన్డ్ భూములతోపాటు కొత్తగా ఇచ్చిన పాస్పుస్తకాలకు సదరు కార్డులు రావడం లేదని, వేలాది మ ంది రైతులు అసైన్డ్ భూములు ఉన్నవారు ఉన్నారని, ఈ కార్డులు రాకపోతే పిఎం కిసాన్, ఇన్పుట్ సబ్సిడి, ఇన్సురెన్స్ అన్నదాత సుఖీభవ, రైతు భరోసా, సబ్సిడి ఎరువులు, విత్తనాలు, పనిముట్లు, యంత్రాల రాక రైతులు ఇబ్బందులు పడతారని, ఈ సమస్యను పరిష్కరించాలని కలెక్టర్కు తెలపగా సమస్యను పరిష్కరిస్తామన్నారు. అదే విధంగా 2 లక్షల ఖాతా భూములు గత ఏడెనిమిది సంవత్సరాలుగా సమస్య అలాగే ఉందని 2 లక్షల ఖాతాల్లో వందలాది మంది రైతులకు సంబంధించి పట్టా భూములు సైతం 2 లక్షల ఖాతాల్లోకి వెళ్లాయని, 2 లక్షల ఖాతాల్లో ఉంటే 1బి, పట్టా పాసుపుస్తకాలు రావని, ఫలితంగా రైతులకు లాంటి ప్రభుత్వ సంక్షేమాలు అందవని తెలపగా రైతులకు సంబంధించిన రికా ర్డులను కలెక్టర్ ఆఫీసుకు పం పిస్తే సమస్యను పరిష్క రిస్తామ న్నారు. మండల కేంద్ర మైన అగళజలో ఉన్న సువర్ణ ముఖి నది నుంచి ఇండెంట్లు లేకుండా ఇష్టాను సారంగా ఇసుకను తవ్వు తున్నా రని, ఫలితంగా భూగర్భ జలా లు అడుగంటుతున్నా యని, ప్రభాత వార్తతో జడ్పిట ిసి ఉమేష్, మాజీ సింగిల్ విండో అధ్య క్షులు శ్రీనివాస్ కలెక్టర్ దృష్టికి తీసుకు పోగా తహశీల్దారు సుబ్బారావును ఇండెంట్ ఇచ్చి ఇసుకను ఇవ్వాలని అక్రమ రవాణా దారులపై చర్యలు తీసు కోవాలని తహశీ ల్దారును ఆదేశించారు. మండల కేంద్రమైన అగళిలో వెను కబడిన తరగతులకు బరియల్ గ్రౌండ్ లేదని సమస్యను పరిష్కరిం చానలి జడ్పిటిసి ఉమేష్ కలెక్టర్ దృష్టికి తీసుకుపోగా సమస్యను పరిష్కరి స్తామని కలెక్టర్ తెలిపారు. ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ చేతన్ను జడ్పిటిసి ఉమేష్ తెలుగుదేశం నాయకులు శ్రీనివాస్, రమేష్లు శాలువాతో సన్మానించారు.

తహశీల్దారు కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న కలెక్టర్

గుత్తిలో ఎమ్మెల్యే జయరాం ఆధ్వర్యంలో ప్రజాదర్బార్

గుత్తి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని అనంతపురం రోడ్డులో వున్న టిడిపి కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదర్బార్కు అనూహ్య స్పందన కాన వచ్చింది. ఈ కార్యక్రమానికి ప్రజా ఫిర్యాదులు వెల్లువొత్తాయి. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలపై ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. పలువార్డుల్లో సిమెంట్ రోడ్లు నిర్మించాలని, డ్రైనేజి సౌకర్యం కల్పించాలని, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఎమ్మె ల్యేకు విన్నవించుకున్నారు. ఓ మహిళ తమపై తప్పుడు ఎస్సి, ఎస్టి కేసు నమోదు చేసిందని గుత్తి ఆర్ఎస్కు చెందిన మహిళలు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. వీరారెడ్డి కాలనీలో మౌళిక వసతులు కల్పించాలని సిపిఎం కార్యదర్శి నిర్మల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు విన్నవించారు.

అనంతరం ఎమ్మె ల్యే మా ట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో చర్చి ంచి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనం తరం కోటలోని రామస్వామి దేవస్థానంలో శ్రీరా మనవమి ఉత్సవాలను పురస్క రించుకొని జరగనున్న శ్రీసీతా రాముల కళ్యాణానికి సంబంధించి పోస్ట ర్లను ఆయన విడుదల చేశారు. వేసవి లో తాగునీటి ఎద్దడి లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అ ధికారులు ఆదేశించారు. ఈ కార్య క్రమంలో పార్టీ కన్వీనర్ చౌదరి, టౌన్బ్యాంక్ అధ్యక్షులు అబ్దుల్జి లాన్, నాయకులు శీన, రమేష్, ప్రతాప్, కోనంకి కృష్ణ, లాయర్ సోము. హెచ్ఎం రసూల్, కృష్ణయ్య, సుధాకర్, వేణు, రియాజ్, ఎస్ఎం బాష, రామకృష్ణ, కొనకొండ్ల సూరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుండి ఎమ్మెల్యే జయరాం ఫిర్యాదులు స్వీకరిస్తున్న దృశ్యం

ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

కంబదూరు ఏప్రిల్ 02, ప్రభాతవార్త

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయం అని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. కంబదూరు మండలం నూతి మడుగు గ్రామంలో రూ.1.94 కోట్ల అంచనా వ్యయంతో ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే సురేంద్రబాబు భూమి పూజ చేశారు. అంతకుమునుపు వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతిమడుగులో ఆసుపత్రి నిర్మించేందుకు 1.22 ఎకరాల భూమిని మాజీ మంత్రి పి.వి చౌదరి మనవడు డాక్టర్ పివీ ఆదిశేషు దానంగా ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు, స్థానిక నాయకులు స్థలదాతను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీవీ చౌదరి కుటుంబ సభ్యులు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, రాష్ట్ర రైతు కార్యదర్శి అమిలి నేని లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ శివన్న, మాజీ సర్పంచ్ గాజుల శ్రీరాములు, మాజీ ఎంపీపీ దండా వెంకటేశులు, మాజీ వైస్ ఎంపీపీ తలారి ఎర్రి స్వామి, క్లస్టర్ ఇంచార్జ్ రాళ్ళ అనంతపురం నాగరాజు, సన్న తిమ్మప్ప, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోవింద్ చౌదరి, మాజీ సర్పంచులు జయప్రకాష్ నర్సింహులు సుధామణి,సురేంద్ర,రామకృష్ణ, సత్యనారాయణ చౌదరి, డాక్టర్ ప్రసన్నకుమార్, డాక్టర్ అశోక్, ఎం పి హెచ్ ఈ ఓ నారాయణస్వామి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

.భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

స్థల దాతను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

రిజిస్ట్రేషన్ శాఖలో రెవెన్యూ వసూళ్లు లక్ష్యంలో వెనుకబాటు...!

రూ.71819.71 కోట్లకు రూ.52765.98 కోట్లు వసూళ్లు - 100 శాతంలో 73.47 శాతం మాత్రమే

150016 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్లు - సెలవు రోజుల్లో. పండుగ రోజుల్లోనూ పనిచేసినా లక్ష్యానికి చేరుకొని వైనం - రెవెన్యూ వసూళ్లు తగ్గడానికి పలు కారణాలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

రెవెన్యూ వసూళ్లు లక్ష్యం చేరుకోవడంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉమ్మడి జిల్లా వెనుకబడింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ .71819.71 కోట్లు వసూళ్లు చేయాల్సి ఉంటే...అందులో కేవలం రూ. 52765.98 కోట్లు మాత్రమే వసూళ్లు అయ్యింది. సెలవు రోజుల్లోనూ, పండుగ రోజుల్లోనూ ఉద్యోగులు విధులు నిర్వర్తించినప్పటికీ లక్ష్యానికి చేరుకోకపోవడం గమనార్హం. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 21 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.71819.71 కోట్లు రెవెన్యూ వసూళ్లు చేయాలని లక్ష్యం ఇచ్చింది. అందులో గుత్తి ఎస్ఆర్వో రూ.2170.78 కోట్లకు గాను రూ.1451.71 కోట్లు మాత్రమే రెవెన్యూ వసూళ్లు అయ్యింది. గుంతకల్లు ఎస్ఆర్వో రూ.3365.36 కోట్లకు రూ.2194.64 కోట్లు, కళ్యాణదుర్గం ఎస్ఆర్వో రూ.2360.35 కోట్లకు రూ.1868.52 కోట్లు, కణేకల్లు ఎస్ఆర్వో రూ.1151.63 కోట్లకు రూ.969.23 కోట్లు, పామిడి ఎస్ఆర్వో రూ.1600.76 కోట్లకు రూ.874.05 కోట్లు, రాయదుర్గం ఎస్ఆర్వో రూ.2410.84 కోట్లకు రూ.1894.85 కోట్లు, శింగనమల ఎస్ఆర్వో రూ.1331.99 కోట్లకు రూ.826.99 కోట్లు, తాడిపత్రి ఎస్ఆర్వో రూ.5800.20 కోట్లకు రూ.3018.81 కోట్లు, ఉరవకొండ ఎస్ఆర్వో రూ.1595.68 కోట్లకు రూ.1208.58 కోట్లు, యాడికి ఎస్ఆర్వో రూ.773.72 కోట్లకు రూ.479.44 కోట్లు, అనంతపురం అర్బన్ ఎస్ఆర్వో రూ.15885.49 కోట్లకు రూ.10531.85 కోట్లు, అనంతపురం రూరల్ ఎస్ఆర్వో రూ.8518.40 కోట్లకు రూ.6332.14 కోట్లు. మొత్తం రూ.46965.20 కోట్లకు రూ.31650 కోట్లు (67.39 శాతం)మాత్రమే రెవెన్యూ వసూళ్లు అయ్యింది. అలాగే బుక్కపట్నం ఎస్ఆర్వో రూ.27.42 కోట్లకు రూ.1930.45 కోట్లు, చిలమత్తూరు ఎస్ఆర్వో రూ.2880.11 కోట్లకు రూ.2546.76 కోట్లు, సి.కె.పల్లి ఎస్ఆర్వో రూ.810.17 కోట్లకు రూ.525.84 కోట్లు,, ధర్మవరం ఎస్ఆర్వో రూ.5455.28 కోట్లకు రూ.3488.72 కోట్లు, హిందూపురం ఎస్ఆర్వో రూ.6840.98 కోట్లకు రూ.4570.66 కోట్లు, కదిరి ఎస్ఆర్వో రూ.4265.38 కోట్లకు రూ. 4173.83 కోట్లు, మడకశిర ఎస్ఆర్వో రూ.1268.20 కోట్లకు రూ. 108 0.11 కోట్లు, పెనుకొండ ఎస్ఆర్వో రూ.2754.10 కోట్లకు 2399.33 కోట్లు, తనకల్లు ఎస్ఆర్వో రూ.552.87 కోట్లకు రూ.397.70 కోట్లు, 9 ఎస్ఆర్వోలకు మొత్తం రూ.24854.61 కోట్లకు రూ.21113.04 కోట్లు (84 .95 శాతం) రెవెన్యూ వసూళ్లు అయ్యింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రూ. 71819.71 కోట్లకు రూ.52765.98 కోట్లు (73.47 శాతం) రెవెన్యూ వసూళ్లు అయ్యింది.

సెలవు రోజులు, పండుగ రోజుల్లోనూ విధులకు ఉద్యోగులు హాజరు :

2024-25 ఆర్థిక సంవత్సరంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉమ్మడి అనంతపురం జిల్లాకు ప్రభుత్వం రూ.71819.71 కోట్లు రెవెన్యూ వసూళ్లు లక్ష్యం ఇచ్చింది. ఏప్రిల్ నుండి మార్చి 31వ తేదీ నాటికి రెవెన్యూ వసూళ్లు లక్ష్యం చేరుకోవాలి. ఫిబ్రవరి ఆఖర్కు 68 శాతం రెవెన్యూ వసూళ్లు అయ్యింది. దీంతో వంద శాతం రెవెన్యూ వసూళ్లు చేయడానికి మార్చి మొదటి నుంచి వచ్చిన సెలవులు (రెండవ శనివారం, ఆదివారం) రోజుల్లో కూడా రిజిస్ట్రేషన్ కార్యాలయాలు పనిచేయాలని, సెలవు రోజుల్లో రిజిస్ట్రేషన్కు అదనంగా ఫీజు రూ.5 వేలు చెల్లించాలనే నిబంధనతో సెలవు రోజులు పనిచేసేలా ఆ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఆఖరికి మార్చి 30న (ఉగాది పండుగ) సెలవు, 31న (రంజాన్ పండుగ) సెలవు రోజుల్లో కూడా డీఐజీ, డీఆర్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేయాలని, ఆ రెండు రోజులు అదనపు ఫీజు వసూళ్లు చేయకూడదని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మార్చి 26న ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వులు మేరకు అధికారులు, ఉద్యోగులు పెద్ద పండుగ రోజుల్లో కూడా కార్యాలయాలకు వెళ్లి బాధగా విధులు నిర్వర్తించడం జరిగింది. అయినా కూడా రూ.71819.71 కోట్లకు రూ.52765.98 కోట్లు (73.47 శాతం) మాత్రమే రెవెన్యూ వసూళ్లు అయ్యింది.

రెవెన్యూ తగ్గడానికి కారణాలు ఇవే : స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉమ్మడి అనంతపురం జిల్లా రెవెన్యూ వసూళ్లు లక్ష్యం చేరుకోలేకపోవడానికి పలు కారణాలు ఉన్నాయి. అందులో ప్రధానంగా భూములు ధరలు పెరగడం, వరుస పండుగలు రావడం, సెలవు రోజులుల్లో రిజిస్ట్రేషన్కు అదనంగా రూ.5 వేలు చెల్లించాలనే నిబంధన పెట్టడంతో పాటు ఆర్థిక సంవత్సరం ప్రారంభంలోనే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల రావడంతో దాదాపు మూడు నెలలు ఎన్నికల కోడ్ రావడంతోనే రెవె న్యూ వసూళ్లు తగ్గిందని పలువురు ఉద్యోగులు అభిప్రాయం వ్యక్తం చేస్తు న్నారు.

రెవెన్యూ తగ్గిన మాట వాస్తవమే : స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ పి.విజయలక్ష్మి

రాష్ట్ర ప్రభుత్వం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉమ్మడి అనంతపురం జిల్లాకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.71819.71 కోట్లు రెవెన్యూ వసూళ్లు లక్ష్యం ఇచ్చింది. ఆ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రూ. 527 65.98 కోట్లు (73.47 శాతం) మాత్రమే రెవెన్యూ వసూళ్లు అయ్యింది. వంద శాతానికి చేరుకోలేనందుకు బాధగా వుంది. 2025-26 ఆర్థిక సంవ త్సరంలో ప్రభుత్వం ఉమ్మడి జిల్లాకు ఇచ్చే రెవెన్యూ వసూళ్లు లక్ష్యం వంద శాతానికి చేరుకోవడానికి మొదటి నుంచే ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటాం.

రిజిస్ట్రేషన్ కార్యాలయం

డీఐజీ పి.విజయలక్ష్మి

నేటి నుంచి జరిగే స్పాట్ వాల్యూషన్కు ఏర్పాట్లు పూర్తి

ఒక వైపు పదో తరగతి, మరొక వైపు ఓపెన్ ఇంటర్ - ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అబ్జర్వర్, జేసీ సుబ్బరావు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ఈనెల 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు అనంతపురంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి రెగ్యులర్, ఓపెన్స్కూల్ ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యూషన్ కేంద్రంలో జిల్లా విద్యాశాఖ, పరీక్షల విభాగం అధికారులు ఏర్పాటు పూర్తి చేశారు. ఈనెల 17వ తేదీ నుండి ఈనెల 1వ తేదీ వరకు పదో తరగతి రెగ్యులర్, ఓపెన్స్కూల్ పదో తరగతి పరీక్షలు జరిగాయి. మార్చి 3 నుండి 15వ తేదీ వరకు ఓపెన్స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగాయి. పదో తరగతి స్పాట్ వాల్యూషన్కు ఒక లక్ష, 80 వేలు జవాబు పత్రాలు వచ్చాయని, ఓపెన్స్కూల్ ఇంటర్మీడియట్కు స్పాట్ వాల్యూషన్కు దాదాపు 14 వేల జవాబు పత్రాలు వచ్చాయని డీఈవో ఎం.ప్రసాద్ బాబు, ఏసి గోవిందునాయక్ తెలిపారు. పదో తరగతి రెగ్యులర్ పరీక్షల స్పాట్ వాల్యూషన్కు 850 మంది ఏఈ, సీఈలు, 210 మంది స్పెషల్ అసిస్టెంట్లు, ఆరు లేదా ఏడు మందిని ఏసీవోలుగా, అనంతపురం డీవైఈవోను క్యాంపు ఆఫీసర్గా నియమిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఓపెన్స్కూల్ ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యూషన్కు 150 మంది ఏఈ, సీఈలు, ఇద్దరు లేదా ముగ్గురిని ఏసీవోలుగా నియమిస్తామ న్నారు. అందులో ఏఈలు, సీఈలు, స్పెషల్ అసిస్టెంట్లకు ఉత్తర్వులు అందజేశామన్నారు. ఉత్తర్వులు అందుకున్న ప్రతి ఒక్క ఏఈ, సీఈ, స్పెషల్ అసిస్టెంట్లు ఈనెల 3వ తేదీ ఉదయం 8 గంటలకు కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని స్పాట్ వాల్యూషన్ కేంద్రంలో క్యాంప్ ఆఫీసర్ వద్ద రిపోర్టు చేసుకోవాలన్నారు. ఇందులో ఎవరికి మినహాయింపు లేదని, అయితే పొరపాటున సబ్జెక్టు బోధించని టీచర్లకు, పీహెచ్ టీచర్లకు ఉత్తర్వులు వచ్చి ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే అలాంటి టీచర్లకు వెంటనే మినహా యింపు ఇస్తామన్నారు. స్పాట్ వాల్యూషన్ కేంద్రంలో లైట్లు, ఫ్యాన్లు, త్రాగు నీరు, బెంచీలు, మరుగుదొడ్లు, తదితర వసతి ఏర్పాటు పూర్తి చేశామన్నారు.

స్పాట్ విధులకు వచ్చే ఏఈ, సీఈ, స్పెషల్ అసిస్టెంట్లకు సూచనలు : ఈనెల 3 నుండి 8వ తేదీ వరకు జరిగే పదో తరగతి రెగ్యులర్, ఓపెన్స్కూల్ ఇంట ర్మీడియట్ స్పాట్ వాల్యూషన్ విధులకు వచ్చే ఏఈ, సీఈ, స్పెషల్ అసిస్టెంట్లకు జిల్లా విద్యాశాఖ, పరీక్షల విభాగం పలు సూచనలు జారీ చేసింది. స్పాట్ వాల్యూషన్ కేంద్రంలో ఫోన్ మాట్లా డకూడదు. ఫోన్ మాట్లాడుతూ సా ్పట్ వాల్యూషన్ చేయకూడదు. ఒక సబ్జెక్టులో స్పాట్ వాల్యూషన్ చేస్తూ మరొక సబ్జెక్టులోకి వెళ్లకూడదు. ఉద యం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఖచ్చితంగా సమయ పాలన పాటించాలి.

ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అబ్జర్వర్, జేడీ సుబ్బరావు : కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని పదో తరగతి రెగ్యులర్, ఓపెన్స్కూల్ ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యూషన్ కేంద్రంలో జరుగుతున్న ఏర్పాట్లును జిల్లా అబ్జర్వర్, జేడీ సుబ్బరావు బుధవారం పరిశీలించారు. స్పాట్ కేంద్రంలో కూలర్లు, ఫ్యాన్లు, లైట్లు, చల్లని త్రాగునీరు, మరుగుదొడ్లు, బెంచీకి బెంచీకి కొంత దూరం ఉండేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా విద్యాశాఖ, పరీక